వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 9
గురువారం, జూలై 27, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా.. మరో వనమాలే: షర్మిల



**హైదరాబాద్, జూలై 26 (వాయిస్ టుడే):** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలంతా మరో వనమా వెంకటేశ్వర్‌రావులేనని, అంతా ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవ పట్టించినవాళ్లేనని వైఎసఆర్టీపీ అధినేత్రి షర్మిల ఆరోపించారు. వారు ఎన్నికల అఫిడవిట్లో చూపింది గోరంతైతే దాచింది కొండంత అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల అఫిడవిట్లు తక్షణం తనిఖీ చేసి.. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై అనర్హత వేటు వేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఆమె విజ్ఞప్తి చేశారు. వారిని మళ్లీ పోటీకి అనర్హులుగా ప్రకటించాలంటూ బుధవారం ట్వీట్ చేశారు.

# ఆగస్ట్.. ఎవరికి ఆనందాన్నిచ్చేనో!

### ఆగస్ట్ రెండో వారంలో మొదటి జాబితాకు బీఆర్ఎస్ సిద్ధం.. ఇప్పటికే పేర్లు ఖరారు చేసిన అధినేత

### సార్ ప్లేస్ కూడా మారే సూచన!.. తొలి జాబితాలోనే మూడొంతుల స్థానాలకు పేర్లు ఖరారు!

*'అన్నా.. నమస్తే.. ఏందన్నా లిస్ట్‌లో నీ పేరుందంటవా?*
*బాస్ లిస్ట్ రెడీ చేసిండంటగా? ఏందోనే.. ఏం తెలుస్తలేదు.*
*ఆ లిస్ట్ ఏందో.. ఆ పేర్లేందో చెప్పేస్తే పనైపోతది కదే!*
*ఈ టెన్షన్ ఏందో.. అర్థమైతల్లేదు'.. - హైదరబాద్*

రాష్ట్రంలో ఇప్పుడు ఏ ఇద్దరు బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు కలిసినా.. దాదాపు ఇదే ముచ్చట మొదలవుతోంది. కారణం.. ఎన్నికల్లో పార్టీ తరపున నిలబడే వ్యక్తుల పేర్లను బీఆర్ఎస్ అధినేత ఖరారు చేసినట్లు వార్తలు గుప్పుమంటుండడమే. దీంతో.. సిటింగ్‌లు, ఆశావాహులు ఎవరిని కదిపినా.. టికెట్ల గోలే ప్రధానంగా మారుతోంది.



**శ్రావణ మాసంలో:** విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. కేసీఆర్ ఇప్పటికే అభ్యర్థుల జాబితా రెడీ చేసుకున్నారని.. శ్రావణ మాసం ఆరంభం కాగానే మంచి ముహూర్తం చూసుకుని జాబితా విడుదల చేస్తారని తెలుస్తోంది. జ్యోతిష్యం, సంప్రదాయాలపై ఎంతో నమ్మకం చూపే కేసీఆర్.. ఆ మేరకు శ్రావణ మాసాన్ని ఇందుకు మంచి సమయంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా.. శ్రావణ మాసం మొదలయ్యే నాటి నుంచి ఎన్నికలకు దాదాపు మూడు నెలల గడువు ఉంటుంది. దీంతో.. అప్పుడు అభ్యర్థుల జాబితా ప్రకటిస్తే.. వారు కూడా ప్రచారం చేసుకోవడానికి, తమ నియోజకవర్గాల్లో క్షేత్ర స్థాయిలో బలోపేతం అవడానికి అవకాశం ఉంటుందనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

**మూడొంతుల మందితో జాబితా**

బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు విషయంలో వినిపిస్తున్న మరో ముఖ్యమైన మాట.. తొలి జాబితాలో మూడొంతుల స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు వినిపిస్తున్న వార్తలు. ఈ క్రమంలో ఆయన లక్కీ నెంబర్‌గా భావించే 6 అంకె కలిసొచ్చేలా 69 మందితో తొలి జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తొలుత మూడు జాబితాలుగా అభ్యర్థులను ప్రకటించాలనుకన్నప్పటికీ.. అది జాప్యానికి దారి తీస్తుందని, అంతేకాకుండా అసంతృప్తులు, ఆశావాహులు ఇతర పార్టీల వైపు అడుగులు వేసే పరిస్థితులు ఏర్పడతాయనే ఆలోచనతో రెండే జాబితాల్లో మొత్తం 119 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్లు సమాచారం.

**అసంతృప్తులను తెలుసుకునే అవకాశం**

వీలైనంత ముందుగా అభ్యర్థుల పేర్లను ప్రకటించడం ద్వారా పార్టీలో అసంతృప్తులను కూడా కనుక్కోవడం తేలికవుతుందని.. ఫలితంగా వారిని సముదాయించడానికి తగిన సమయం దొరుకుతుందనే మరో ఆలోచన కూడా ... ఆగస్ట్‌లో జాబితా విడుదలకు కారణంగా తెలుస్తోంది. ఒకవేళ అసంతృప్తులు రాజీ పడకుండా వేరే పార్టీలోకి వెళ్లినా సంబంధిత నియోజకవర్గాల్లో పార్టీకి నష్టం కలగకుండా.. నివారణ చర్యలు తీసుకోవడానికి, ఎన్నికల సమయానికి గాడిన పెట్టడానికి వీలవుతుందనే యోచనలో ఉన్నట్లు కూడా తెలుస్తోంది.

**వలస నేతలకు కొంత ప్రాధాన్యం**

టికెట్ల కేటాయింపులో వలస నేతలకు కొంత ప్రాధాన్యం ఉండే పరిస్థితులు కనిపిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇతర పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్న విషయం తెలిసిందే. వారిలో ఎక్కువ మంది బీఆర్ఎస్‌లో చేరారు. అయితే.. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ హవా సాగిన తరుణంలోనూ వారు గెలవడాన్ని ప్రధాన అర్హతగా గుర్తించి.. మళ్లీ వారికే ఆయా స్థానాల్లో టికెట్లు ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో వలస నేతలకు.. పార్టీలో ఉన్న వారికి మధ్య పొసగక పోవడంతో.. తలనొప్పిగా - మిగతా 2వ పేజీలో

## ఓఆర్ఆర్ టెండర్లపై హైకోర్టులో రేవంత్ రెడ్డి పిటిషన్



**హైదరాబాద్:** ఓఆర్ఆర్ టెండర్లపై సమాచారం ఇవ్వడం లేదని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన ఆర్టీఐ దరఖాస్తుకు హెచ్ఎండీఏ అధికారులు స్పందించలేదని రేవంత్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హెచ్ఎండీఏ, హైదరాబాద్ గ్రోత్‌కారిడార్‌ను ప్రతివాదులుగా చేరుస్తూ రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టీఐ కింద అడిగిన సమాచారం ఇచ్చేలా ఆదేశించాలని హైకోర్టు వేసిన పిటిషన్‌లో రేవంత్ పేర్కొన్నారు.

## బీజేపీ నుంచి జిట్టా సస్పెండ్

### క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినందున వేటు వేసినట్లు పార్టీ ప్రకటన



**యాదాద్రి/హైదరాబాద్, జూలై 26 (వాయిస్ టుడే):** తెలంగాణ ఉద్యమకారుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిట్టా బాలకృష్ణారెడ్డిపై అధిష్ఠానం సస్పెన్షన్ వేటు వేసింది. పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి బుధవారం ప్రకటించారు. ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని, వారం రోజుల్లోపు ఆయన తన ప్రవర్తనపై పార్టీ రాష్ట్ర నాయకత్వానికి వివరణ ఇవ్వాలన్నారు. కాగా, తనను సస్పెండ్ చేసి వివరణ ఇవ్వాలన్న బీజేపీ ఆదేశాలపై జిట్టా మాట్లాడుతూ.. నేడు (గురువారం) మధ్యాహ్నం - 2వ పేజీలో



## అర్వింద్‌తో నేతల అమీతుమీ

- చిచ్చుపెట్టిన మండలాధ్యక్షుల మార్పు
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రచ్చ
- 'ధర్మపురి' తీరుపై ఇందూరు నేతల నిరసన
- అర్వింద్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలోనే గొడవ

**హైదరాబాద్, జూలై 26 (వాయిస్ టుడే):** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై సొంత జిల్లా నేతలు తిరుగుబాటు చేశారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాలకు చెందిన నేతలు, కార్యకర్తలు బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలోకి దూసుకెళ్లారు. ఆర్మూర్‌కు చెందిన - మిగతా 2వ పేజీలో



## బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయం

- దేశానికే తెలంగాణ ఆదర్శం
- బీఆర్ఎస్సే రాష్ట్రానికి శ్రీరామరక్ష
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్
- పార్టీలో సంగారెడ్డి కాంగ్రెస్ నేతల చేరిక

2లో

## అమెరికా వీధుల్లో తిరుగుతూ.. ఆకలితో అలమటిస్తూ..

- తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై రోడ్లపై గడుపుతున్న హైదరాబాద్ విద్యార్థిని
- రెండేళ్ల కింద ఎంఎస్ చదివేందుకు డెట్రాయిట్ వెళ్లిన లులూ జైదీ
- మానసిక స్థితి దెబ్బతినడంతో ఇటీవల ఆస్పత్రిలో చేర్చిన తోటివారు
- అక్కడి నుంచి వెళ్లిపోయి షికాగో వీధుల్లో దీన స్థితిలో యువతి
- జైదీని వెనక్కి తీసుకురావాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌కు ఆమె తల్లి లేఖ
- వెంటనే స్పందించిన జైశంకర్.. జైదీని వెనక్కి తీసుకువచ్చేందుకు
- చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం



**హైదరాబాద్:** ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన యువతి. రెండేళ్లుగా బాగానే ఉన్నా ఇటీవల తీవ్రంగా మానసిక ఒత్తిడికి లోనైంది. ఆస్పత్రిలో చేర్చినా భయాందోళనతో బయటికి వెళ్లిపోయింది. తన పేరేమిటో కూడా సరిగా చెప్పలేని స్థితికి చేరుకుంది. చివరికి ఆకలితో అలమటిస్తూ అక్కడి వీధుల్లో తిరుగుతోంది. హైదరాబాద్‌లోని మౌలాలి ప్రాంతానికి చెందిన సయ్యదా లులూ మిన్హాజ్ జైదీ దీన గాథ. ఆమెను గమనించిన ఓ హైదరాబాదీ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో ఆమె ఎవరన్నది తెలిసింది. ఆమెను హైదరాబాద్‌కు - 2వ పేజీలో

# కీలక నేతకు గాలం!

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ నుంచి
- బీఆర్ఎస్‌లోకి 2 అసెంబ్లీ స్థానాలకు బాధ్యుడు,
- మరో సీనియర్ నేత కోసం కేసీఆర్ ప్రయత్నం
- మెదక్ జిల్లాలోనూ అదే పాచిక..
- రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బలహీనపరిచే యత్నం
- అసంతృప్త నేతలకు ఆహ్వానం..
- కాంగ్రెస్ బలంగా ఉన్నచోటే దెబ్బతీసే వ్యూహం
- తొలి టార్గెట్‌గా నల్లగొండ జిల్లా..
- ఇప్పటికే భువనగిరి డీసీసీ అధ్యక్షుడి చేరిక



**హైదరాబాద్/నల్లగొండ, జూలై 26 (వాయిస్ టుడే):** కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆ పార్టీకి భారీ షాక్ తగలనుందా? ఆ పార్టీకి చెందిన కీలక నేత బీఆర్ఎస్‌లో చేరనున్నారా? పార్టీలో కొన్నాళ్లుగా ఉక్కపోతకు గురవుతున్న ఆ నేతకు సీఎం కేసీఆర్ గాలం వేశారా? అంటే అవుననే ప్రచారమే జరుగుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు నియోజకవర్గాల బాధ్యతలు చూస్తున్న ఆ నేత.. కొద్దికాలంగా రాష్ట్ర నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. తాను పార్టీ మారతానంటూ రాష్ట్ర నాయకత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపిస్తూ వస్తున్నారు. పైగా ప్రత్యర్థి పార్టీకి చెందిన నేతను కాంగ్రెస్‌లో చేర్చుకొని అభ్యర్థిగా నిలబెడితే ఎలా ఉంటుందంటూ తమ నియోజకవర్గంలో సర్వే కూడా చేయిస్తున్నారని అనుచరుల వద్ద వాపోతున్నారు. తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంతో తన ఇమేజీ కూడా దెబ్బ తింటోందని భావిస్తున్నారు. పైగా బీఆర్ఎస్ నుంచి ఆఫర్ వచ్చిందని, ఆ పార్టీలోకి వెళితే ఎలా ఉంటుందని చర్చిస్తున్నట్లు చెబుతున్నారు. మరోసారి బీఆరెస్సే అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని కూడా ఆయన అంచనా వేస్తున్నారని, ఆ పార్టీలో చేరితే తమకు రెండు ఎమ్మెల్యే స్థానాలతోపాటు మంత్రి పదవి కూడా దక్కే అవకాశం ఉంటుందని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నేత గులాబీ గూటికి చేరవచ్చన్న అనుమానాలు కాంగ్రెస్‌లో నెలకొన్నాయి. ఇదిలా ఉండగా.. ఉమ్మడి నల్లగొండ జిల్లాకే చెందిన మరో మరో సీనియర్ కాంగ్రెస్ నేతకు కూడా బీఆర్ఎస్ నుంచి ఆఫర్ వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే స్థానిక పరిస్థితుల దృష్ట్యా తమకు పదవి దక్కే అవకాశాలు లేవన్న ఉద్దేశంతో ఆయన ఈ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది.

దీంతోపాటు మెదక్ జిల్లాకు చెందిన మరో సీనియర్ నేతకు కూడా కేసీఆర్ గాలం వేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే హామీలు పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం, సుదీర్ఘ పాలన, వైఫల్యాలు తదితర కారణాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల మెజారిటీ ప్రజల్లో - మిగతా 2వ పేజీలో



# 1520 వైద్యశాఖలో ఉద్యోగాలు!

- ఎంపీహెచ్ఎస్(ఎఫ్) పోస్టులకు నోటిఫికేషన్
- అన్నీ కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ పరిధిలోనివే
- కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ
- ఆగస్టు 25 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- వైద్య ఉద్యోగాల జాతర కొనసాగుతోంది: హరీశ్

**హైదరాబాద్, జూలై 26 (వాయిస్ టుడే):** వైద్య ఆరోగ్యశాఖలో మరోసారి భారీ సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలో 1520 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీహెచ్ఎస-ఫీమేల్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కార్యదర్శి గోపీకాంత్‌రెడ్డి బుధవారం ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 25 ఉదయం 10.30 గంటల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులకు సెప్టెంబరు 19వ తేదీని తుది గడువుగా పేర్కొన్నారు. కాగా, ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసేందుకు ఉండాల్సిన అర్హతలు నోటిఫికేషన్‌లో నిర్దేశించిన ప్రకారం.. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫీమేల్) - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 27 జూలై, 2023

# అమెరికా వీధుల్లో తిరుగుతూ.. ఆకలితో అలమటిస్తూ..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. లులూ జైదీ 2021 ఆగస్టులో ఎంఎస్ ఇంజనీరింగ్ చేసేందుకు అమెరికాలోని డెట్రాయిట్‌కు వెళ్లింది. అక్కడి ట్రినీ యూనివర్సిటీలో చదువుతోంది. తరచూ తల్లితో ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేది. కానీ కొన్ని నెలల కింద మానసిక ఒత్తిడికి లోనైంది. నాలుగు నెలల నుంచి తల్లికి ఫోన్ చేయుడం కూడా మానేసింది. ఆమె ప్రవర్తనలో విపరీత మార్పును చూసిన తోటి విద్యార్థులు తల్లికి సమాచారం ఇచ్చారు. ఆమె ఆరోగ్యం బాగా దెబ్బతినడంతో స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. లులూ జైదీ తీవ్ర మానసిక ఒత్తిడిలో కూరుకుపోయినట్టు గుర్తించిన వైద్యులు చికిత్స ప్రారంభియిచారు. కానీ ఆమె ఆస్పత్రిలోంచి వెళ్లిపోయింది. వీధుల్లో తిరుగుతూ, ఎవరేమైనా పెడితే తింటూ గడుపుతోంది. ఈ క్రమంలో షికాగో నగరానికి చేరుకుంది. అక్కడ ఓ వీధిలో ఆకలితో ఆలమటిస్తున్న లులూ జైదీని అక్కడే ఉంటున్న హైదరాబాదీ గమనించి మాట్లాడారు. ఆమె పేరు కూడా చెప్పలేని పరిస్థితి, ఆకలితో అలముటిస్తున్న తీరును వీడియో తీసి సోషల్ మీడియాలో హైదరాబాద్ గ్రూప్‌లలో షేర్ చేశారు. అమెరికాలోని హైదరాబాదీలు, తోటి విద్యార్థులు ఇది చూసి.. లులూ జైదీని షికాగోలోని సురక్షిత ప్రాంతానికి తరలించి, వైద్యం అందిస్తున్నారు.

**హైదరాబాద్‌కు తిరిగి తీసుకొచ్చే ప్రయత్నాలు**

లులూ జైదీ దుస్థితి గురించి తెలిసిన ఆమె తల్లి.. తన కుమార్తెను కాపాడి, తిరిగి హైదరాబాద్‌కు తీసుకురావాలంటూ విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. మరోవైపు సోషల్ మీడియాలోనూ ఈ వీడియో వైరల్‌గా మారింది. ఆమెను రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటూ విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన జైశంకర్.. ఆమెను తిరిగి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో షికాగోలోని భారత కాన్సులేట్ జనరల్.. లులూ జైదీ ఎవరి వద్ద ఉందో తమతో టచ్‌లోకి రావాలని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ నుంచి జిట్టా సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి)


3 గంటలకు అమరుల స్తూపం వద్ద వివరణ ఇస్తానని తెలిపారు. ఏడాదిన్నర క్రితం ఆయన యువ తెలంగాణ పార్టీని బీజేపీలో విలీనం చేశారు. అయితే అప్పటినుంచి ఆయనకు పార్టీపరంగా ఎలాంటి పదవులను కూడా కట్టబెట్టలేదు. జూన్ 13న జిట్టాకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పదవి లభిం చింది. అయితే తనకు సముచిత స్థానం కల్పించలేదని అధిష్ఠానం పై అసహనంతో ఉన్న జిట్టా కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు కూడా హాజరు కావట్లేదు. పదవి రాకముందే భువనగిరిలో జూన్ 4న పార్టీతో సంబంధం లేకుండా అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి అన్ని పా ర్టీల నేతలతోపాటు ప్రజాసంఘాల నేతలను ఆహ్వానించారు. సొంతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై బీజేపీలో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు కాంగ్రెసలో చేరుతున్నట్లు విస్తృత ప్రచా రం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే బీజేపీ అధిష్ఠానం ఆయనపై వేటు వేసినట్లు తెలుస్తోంది.

# అర్వింద్‌తో నేతల అమీతుమీ

(మొదటి పేజీ తరువాయి)

వినయ్‌కుమార్‌రెడ్డి, బాల్కొండకు చెందిన రాజేశ్వర్‌రెడ్డి, బోధన్‌కు చెందిన శ్యాంసుందర్ నేతృత్వంలో పదుల సంఖ్యలో నేతలు, కార్యకర్తలు కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి మీడియా హాల్‌లో బైఠాయించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆ సమయంలో అక్కడే ఉన్నా ఆయన్ను పట్టించుకోకుండా 'అర్వింద్ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. నిజామాబాద్ జిల్లాలోని 13 మండలాలకు ఈ నెల 24న కొత్త అధ్యక్షులను ప్రకటించడమే ఈ ఆందోళనకు కారణం. నియమాకాల్లో అన్యాయం జరిగిందంటూ నేతలు, కార్యకర్తలు మండిపడ్డారు. అర్వింద్ కనుసన్నల్లో ఏకపక్షంగా నియమాకాలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనపెట్టిన వారిని తిరిగి నియమించాలని డిమాండ్ చేశారు. వారు మీడియాతో మాట్లాడుతుండడం చూసి పార్టీ కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధ్యక్షుడితో చెప్పకుండా మీడియాతో ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించడంతో కార్యకర్తలు ఆయనపైనా తిరగబడ్డారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కార్యకర్తలను బయటకు వెళ్లిపోవాలని ఆదేశించిన పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉమాశంకర్‌పైనా కార్యకర్తలు తిరగబడ్డారు. ఆ తర్వాత కాసేపటికి కిషన్‌రెడ్డి వారిని పిలిపించుకుని మాట్లాడారు. కేంద్రమంత్రి అమిత్‌షా సభ ఉన్న సమయంలో ఇది సరికాదని, పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో కార్యకర్తలు, నేతలు వెనుదిరిగారు. ఈ వివాదంపై స్పందించిన ధర్మపురి అర్వింద్ మండలాధ్యక్షుల నియామకాలతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని ప్రకటన విడుదల చేశారు.





# ఎడతెరిపిలేని వర్షాలుతో ఏజెన్సీ అతలాకుతలం!

## పెరుగుతున్న గోదావరి వరద.. పలు కాలనీలు జలమయం !

(గిరి ప్రసాద్ సోముల, సీనియర్ జర్నలిస్ట్ )

రోజుల తరబడి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఏజెన్సీ ప్రాంతం అతలాకుతలమవుతోంది. ప్రజాజీవనం పూర్తిగా స్తంభించింది. గోదావరి వరద ఉధృతి పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి కి చేరువగా ప్రవహిస్తోంది. బుధవారం సాయంత్రం 47 అడుగులు ఉండగా, రాత్రి 10 గంటల సమయానికి 48 అడుగులకు చేరవచ్చునని అధికారులు తెలిపారు. గోదావరి నుండి 10 లక్షల 59 వేల 950 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముంపుకు గురయ్యే పరివాహక ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉదృతి దృష్ట్యా ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. చర్ల మండలం లోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి తీవ్రం గా ఉంది. ప్రాజెక్ట్ 19 గేట్లను ఎత్తి వేసి 1,54,092 క్యూసెక్కులు నీటిని దిగువకు గోదావరిలోకి విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 74 మీటర్లు కాగా, బుధవారం సాయంత్రం 73.44 మీటర్లు కు చేరి నట్లు తెలుస్తోంది. 1,42,595 క్యూసెక్కుల నీరు ఐన్ ఫ్లో అవుతున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. వరద పరిస్థితి పర్యవేక్షణ ప్రత్యేక అధికారి అనుదీప్ తాలిపేరు ప్రాజెక్ట్ వద్ద వరద ఉధృతి ని సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం గా ఉండి, అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేయాలని కలెక్టర్ ప్రియాంక అలా కోరారు. ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావొద్దని సూచించారు. పొం గిపొర్లుతున్న వాగులు దాటొద్దని చెప్పారు. రహదారులపైకి నీరు చేరిన ప్రాంతాల్లో ప్రజలు రవాణా చేయడానికి అవ కాశం లేకుండా బారికేడింగ్, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని రెవిన్యూ, పంచాయతి రాజ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, గోదావరి వరద ఇంకా పెరిగే ప్రమాద మున్నట్లు అధికారులు హెచ్చరిస్తున్నారు. భద్రాచలం నుండి దిగువ ప్రాంతాలైన కూనవరం, వి ఆర్ పురం, చింతూరు, వేలేరుపాడు, కుక్కు నూరు మండలాల ప్రజలు తమ నివాస ప్రాంతాల్లో సామాన్లు సర్దుకుని సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. 2022 లో సంభవించిన వరదల దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాల ప్రజల తీవ్ర భయాందోళనలతో ఉన్నారు. భద్రాచలం పట్టణం లోని పలు కాలనీల్లో కి వర్షపు నీరు చేరి జలమయమయ్యాయి. రామాలయం పరిసర ప్రాంతం లో కి భారీ గా వరద నీరు చేరింది. అక్కడి ప్రజలు తమను రక్షించాలని కోరుతున్నారు. భద్రాచలం లోని గోదావరి కరకట్ట స్లూయిస్ లుకు ముందస్తు గా మరమత్తులు చేయనందున కొద్ది పాటి వరద కే పలు ప్రాంతాలు నీట మునిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రాంతం మొత్తం వరద నీటితో మునిగిపోయింది. అశోక్ నగర్ కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ, సుభాష్ నగర్, శిల్పి నగర్ కాలనీ తదితర కల్నీలోకికి వరద నీరు చేరుకుంది. అధికారుల ముందు చూపు తో నివారణ చర్యలు తీసుకోకపోవడం తో ప్రతి ఏటా తాము ముంపు కి గురై తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తోందని కాలనీ వాసులు వాపోతున్నారు.

గోదావరి వరద నీటిమట్టం మరికొంత పెరిగితే భద్రాచలం నుండి ఇతర ప్రాంతాలు కు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. కలెక్టర్ ప్రియాంక అలా, జాయింట్ కలెక్టర్ కే. వేంకటేశ్వర్లు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో కలెక్టర్ ప్రియాంక పర్యటించి సత్వర చర్యలు కు స్థానిక అధికారులకు సూచనలు చేసేరు. భద్రాచలం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలిస్తున్నారు. ప్రజలు అప్రమత్తం గా ఉండి అవసరమైతే 100 కి డయల్ చేయాలని ఎస్పీ వినీత్, ఎ ఎస్పీ పంకజ్ సంతోష్ విజ్ఞప్తి చేసేరు. మండల కేంద్రాల్లో వరద సహాయక చర్యల కోసం కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఏజెన్సీ ప్రాంతం లోని చెరువులు పొంగిపొర్లడం తో రోడ్ల పైకి నీరు చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

# వైద్యశాఖలో 1520 ఉద్యోగాలు!

(మొదటి పేజీ తరువాయి)

ట్రైనింగ్ కోర్సు పూర్తి చేయాలి. తెలంగాణ స్టేట్ నర్సెస్ అండ్ మిడ్‌వైవ్స్ కౌన్సిల్‌లో తప్పనిసరిగా రిజిష్టర్డ్ అయి ఉండాలి. లేదా ఇంటర్మీడియట్ వొకేషనల్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫీమేల్) ట్రైనింగ్ కోర్సు చేసి ఉండాలి. దీంతోపాటు ఏడాదిపాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో క్లినికల్ ట్రైనింగ్ పూర్తి చేసి ఉండాలి. తెలంగాణ పారా మెడికల్ బోర్డులో రిజిష్టర్ అయి ఉండాలి. కాగా, ఈ పోస్టులకు వయో పరిమితి 18-44 ఏళ్లుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీల వారికి ఐదేళ్ల సడలింపు ఇచ్చారు.

**వంద పాయింట్లతో ఎంపిక..**

ఎంపీహెచ్‌ఎస పోస్టుల భర్తీ మొత్తం 100పాయింట్ల ప్రాతిపదికన ఉంటుంది. ఇందులో 80మార్కులకు రాతపరీక్ష ఉంటుంది. అన్నీ మల్టిపుల్ ఛాయిస్ పద్ధతిలోనే ఉంటాయి. పరీక్ష పూర్తిగా ఇంగ్లిషలోనే నిర్వహిస్తామని బోర్డు పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలు హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లలో ఏర్పాటు చేయను న్నారు. అభ్యర్థులు ఏవైనా రెండు కేంద్రాలను ఆప్షన్లుగా ఇవ్వవచ్చు. ఇక రాతపరీక్షలో వచ్చిన మార్కులను 80 శాతం పాయింట్లుగా తీసుకుంటారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే వారికి ప్రభుత్వం 20 పాయింట్లను వెయిటేజీగా ఇచ్చింది. కనీసం ఆరు నెలలు పనిచేసిన వారికే వెయిటేజీ ఇస్తారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసిన వారికి ఆరు నెలలకు 2.5 పాయింట్లు, గిరిజనేతర ప్రాంతాల్లో పనిచేసిన వారికైతే 2 పాయింట్లు ఇస్తారు. గరిష్ఠంగా 20పాయింట్లు కేటాయిస్తారు. సర్కారు దవాఖానాల్లో పనిచేసే ఎంపీహెచ్‌ఎసలు సంబంధిత ఆస్పత్రుల నుంచే ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు తెచ్చుకోవాల్సి ఉంటుందని బోర్డు పేర్కొంది. జోన్-1లో 169 పోస్టులుండగా జోన్- 2లో 225, జోన్-3లో 263, జోన్-4లో 237,జోన్-5లో 241, జోన్-6లో 189, జోన్-7లో 196 పోస్టులు వెల్లడించింది.

**రికార్డు సృష్టించిన మెడికల్ బోర్డు..**

ప్రభుత్వం ఖాళీల భర్తీపై ప్రకటన చేసిన తర్వాత మెడికల్ బోర్డు నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం ఇది ఐదోసారి. గతేడాది జూన్ 15న 969 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, అదే ఏడాది డిసెంబరు 6న 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మరో నోటిఫికేషన్ ఇచ్చింది. అదే నెలలో 5204 నర్స్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇక ఈ నెల 13న 156 ఆయుష్ వైద్యుల పోస్టులకు మరో నోటిఫికేష్ ఇచ్చింది. తాజాగా 1520 ఎంపీహెచ్‌ఎస పోస్టులకుఇంకో నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో ఏడాది వ్యవధిలో మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి ఏకంగా 9135పోస్టులకు నోటిఫికేషన్ వచ్చినట్లయింది. కాగా, వైద్య ఆరోగ్యశాఖలో కొలువుల జాతర కొనసాగుతోందని మంత్రి హరీశ్‌రావు ట్విటర్‌లో పేర్కొన్నారు. 1520 ఎంపీహెచ్‌ఎస ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు.

# కీలక నేతకు గాలం!

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు ప్రచారంలో ఉంది. మరోవైపు కర్ణాటక ఎన్నికల ఫలితాలముందు ప్రత్యామ్నాయ రేసులో కాంగ్రెసతో పోటీ పడిన బీజేపీ.. ఫలితాల తర్వాత డీలా పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగింది. దీంతో కాంగ్రెసను వీడదామన్న యోచనలో ఉన్న అనేక మంది నాయకులు.. తిరిగి సర్దుకున్నారు. దీనికితోడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లోని పలువురు అసంతృప్త నేతలు కాంగ్రెసలో చేరే ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ఉన్నారు. దీంతో ముందు ముందు ఇది ఎక్కడికి దారి తీస్తుందోనన్న ఆందోళన బీఆర్ఎసలో మెదలైనట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే క్షేత్రస్థాయిలో ప్రభావం చూపగల కాంగ్రెస్ నేతలను బీఆర్ఎసలో చేర్చుకునేందుకు సీఎం కేసీఆర్ వ్యూహాలు అమలు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. తద్వారా కాంగ్రెసను బలహీనపరచాలనే వ్యూహంతో ముందుకెళ్తునట్లు, కర్ణాటక ఎన్నికల ఫలితం ఇచ్చిన ఉత్సాహం.. నేతల చేరికలతో ఉరకలు వేస్తున్న ఆ పార్టీకి భారీగా గండి కొట్టే యత్నాల్లో ఉన్నట్లు సమాచారం. కాంగ్రెసను బలహీనపరిచేందుకు కేసీఆర్ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు క్షేత్రస్థాయిలో సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధులుగా వ్యవహరిస్తూ.. ప్రభావం చూపగల నేతలపై దృష్టి పెడుతున్నట్లు సమాచారం. తద్వారా క్షేత్రస్థాయిలో కాంగ్రెసను దెబ్బకొట్టడం, అదే సమయంలో రాష్ట్ర నాయకత్వాన్ని టార్గెట్ చేసి బలహీనపరిచే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి నియామకం తర్వాత రాష్ట్రంలో పార్టీకి ఒక ఉత్సాహం వచ్చినట్లయింది. ప్రజాకర్షక నేత అధ్యక్షుడు కావడంతో.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో కదలిక వచ్చింది. అయితే నేతలను కలుపుకొనిపోవడం లేదన్న ఆరోపణలూ పార్టీలో వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డికి, పార్టీలోని పలువురు నాయకులకు మధ్య తీవ్ర అంతరం పెరిగింది. బీఆర్ఎస్ కోవర్టులంటూ సోషల్ మీడియాలో ప్రచారానికి సంబంధించి అధిష్ఠానం వద్ద ఒకరిపై ఒకరి ఫిర్యాదుల పరంపరా చోటుచేసుకుంది. ఈ క్రమంలో అసంతృప్త నేతలకు తగిన హామీలు ఇచ్చి.. పార్టీలో చేర్చుకోవాలని, వారితోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంపై ఎదురుదాడి చేయించాలని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు వస్తాయని భావిస్తున్న ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాపై తమ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. భువనగరి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని పార్టీలో చేర్చుకున్న కేసీఆర్.. ఆయనకు ఎమ్మెల్సీ పదవి హామీ ఇచ్చారంటేనే కాంగ్రెస్ నుంచి చేరికలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చునని అంటున్నారు. అయితే అనిల్‌కుమార్‌రెడ్డిని భువనగిరి ఎంపీగా బరిలోకి దించే ఆలోచనలో కేసీఆర్ ఉన్నారన్న చర్చ తాజాగా జరుగుతోంది. కాంగ్రెస్ సిటింగ్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈసారి నల్లగొండ నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తానని ప్రకటించడంతో.. బీఆర్ఎస్ తరఫున తాను సులువుగా గెలుస్తానన్న అభిప్రాయంతో అనిల్‌కుమార్‌రెడ్డి ఉన్నట్లు చెబుతున్నారు.

# బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయం

**హైదరాబాద్, జూలై 26 (వాయిస్ టుడే):** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి వరుసగా మూడోసారి అధికారం చేపడుతుందని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు, ఆరెకటిక సమాజం ప్రతినిధులు, ఇతర పార్టీల నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మంత్రి మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనవైపే ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. ఒకవైపు అభివృద్ధి, మరొవైపు సంక్షేమాన్ని జోడెద్దుల్లా నడిపిస్తూ ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేరని తెలిపారు. తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వం, బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి, గుండప్ప, ఉమాకాంత్ పాటిల్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్ఎస్ హయాంలోనే జహీరాబాద్ పురోగతి**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జహీరాబాద్ ప్రాంతం పురోగతి సాధించిందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. జహీరాబాద్ పట్టణాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రైల్వే ఓవర్‌బ్రిడ్జి, రెవెన్యూ డివిజన్ కేంద్రం, నూతన మండలాలు, కొత్త విద్యుత్తు సబ్‌స్టేషన్లు, పలు రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు ఎన్నో చేసుకున్నామని వివరించారు. కాంగ్రెస్ పాలనలో జహీరాబాద్‌లో వారంలో రెండుసార్లు కూడా తాగునీరు వచ్చే పరిస్థితి ఉండేది కాదని తెలిపారు. కిలోమీటర్ దూరంలోనే ఉన్న కర్ణాటక ప్రజలకు అందుతున్న వసతీ, సౌకర్యాలు, మన రాష్ట్రంలోని పరిస్థితులపై జహీరాబాద్ ప్రాంతవాసులకే ఎక్కువగా తెలుసని పేర్కొన్నారు.

# ఆగస్ట్.. ఎవరికి ఆనందాన్నిచ్చేనో!

(మొదటి పేజీ తరువాయి)

మారే పరిస్థితి ఏర్పడనుంది. కానీ అలాంటి నియోజకవర్గాల విషయంలో వాస్తవ పరిస్థితులను పూర్తిగా తెలుసుకోవాలని.. ఈ మేరకు సర్వేలు చేయించాలని.. ఆ తర్వాతే జాబితా వెల్లడించాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో సమస్యాత్మక నియోజకవర్గాల విషయంలో రెండో జాబితాలో పేర్లు ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.

**పలువరు సిటింగ్‌లకు.. మొండిచేయి:**

బీఆర్ఎస్ అధినేత ఇప్పటికే చేయించుకున్న సర్వేల ఆధారంగా.. పలువరు సిటింగ్‌లకు మొండి చేయి చూపించే పరిస్థితి ఏర్పడనుందనే సమాచారం వినిపిస్తోంది. హైదరాబాద్‌లోని ప్రముఖులు నివాసం ఉండే ఓ నియోజకవర్గ ఎమ్మెల్యేకి ఇప్పటికే చూచాయగా ఈ విషయాన్ని తెలిపినట్లు సమాచారం. అదే విధంగా.. వరంగల్, నల్గొండ, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ పలువురు సిటింగ్‌లకు ఛాన్స్ ఇచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. వీరికి బదులు ఆయా నియోజకవర్గాల్లో కీలకంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులను ఇప్పటికే కేసీఆర్ గుర్తించారని, వారికి టికెట్ ఇవ్వడానికి మొగ్గు చూపుతున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

**సారు కూడా.. సీటు మారుస్తారా?**

బీఆర్ఎస్ అభ్యర్థులు, నియోజకవర్గాల విషయంలో మరో ఆసక్తికర పరిణామంగా.. చర్చనీయాంశంగా మారిన అంశం.. అధినేత కేసీఆర్ కూడా తన సీటు మార్చుకుంటారనే వార్తలు వినిపిస్తుండడం. ప్రస్తుతం గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన రానున్న ఎన్నికల్లో ఆ స్థానాన్ని వదిలి.. కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై సర్వే చేయించుకున్న కేసీఆర్ సిద్దిపేట, దుబ్బాక లలోనూ పోటీ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేశారని.. అయితే.. సిద్దిపేటలో హరీశ్‌రావుకు ఉన్న ఇమేజ్‌ను తగ్గించడం ఇష్టం లేక దాన్ని వదిలేశారని.. తర్వాత దుబ్బాకలో పరిస్థితులు పార్టీకి కొంత ప్రతికూలంగా ఉన్నాయనే సర్వేల నేపథ్యంలో కామారెడ్డిలో పోటీ చేయడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది. కానీ.. తనను రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసి.. సీఎం సీటుపై కూర్చోబెట్టిన గజ్వేల్ స్థానాన్ని వదులుకోనున్నారనే వార్తలపై విస్మయం వ్యక్తమవుతోంది. గజ్వేల్‌లో గెలుపు కష్టమని భావించే ఆయన వేరే స్థానంపై దృష్టి పెట్టారే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

**ఉత్తర తెలంగాణపై ప్రభావం!**

కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేస్తే.. ఆయనకున్న ఇమేజ్‌తో ఉత్తర తెలంగాణ మొత్తంలో సానుకూల పవనాలు వీస్తాయని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. పార్టీకి ఎదురుగాలి వీస్తున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్‌లలో.. ఈ ప్రభావం కనిపించి పార్టీకి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

ఏది ఏమైనప్పటికీ.. సార్ సిటింగ్ నియోజకవర్గంలోనే పరిస్థితి ప్రతికూలంగా ఉన్న పరిస్థితుల్లో.. త్వరలో వెల్లడించనున్న జాబితాలో ఏ సమీకరణాలు పని చేస్తాయి? తమకు సీటు వస్తుందా? రాదా? అనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోంది.

# కేటీఆర్‌కు ఐఎస్‌బీ ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 26:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస (ఐఎస్‌బీ) నుంచి ఆహ్వానం అందింది. పంజాబ్‌లోని మోహాలీ ఐఎస్‌బీలో అడ్వాన్స్డ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం ఇన్ పబ్లిక్ పాలసీ 8వ బ్యాచ్‌ను ప్రారంభించాల్సిం దిగా కేటీఆర్‌ను ఐఎస్‌బీ కోరింది. ఈ మేరకు వచ్చే నెల 11న మొహాలీ క్యాంపస‌లో జరగనున్న కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడను న్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ తన పరిపా లనా అనుభవాలను విద్యార్థులతో పంచుకో నున్నారని, దీంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల తెలిపారు.



# సుధీర్ రెడ్డి, రోనాల్డ్ రోస్ సరూర్ నగర్ చెరువును పరిశీలన

**ఎల్బీనగర్ (వాయిస్ టుడే):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపద్యంలో ఉదయం 05.00 గంటలకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జీ.హెచ్.ఏం.సీ. కమిషనర్ రోనాల్డ్ రోస్ కలిసి గడ్డిఅన్నారం డివిజన్ మరియు లింగోజిగూడా డివిజన్ల నందు పర్యటించారు. ఈ సందర్భంగా వీ.వీ.నగర్ దగ్గర జరుగుతున్న పైపు లైన్ పనులను కమిషనర్ గారిచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 2016 నందు ఇట్టి డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది అని తెలిపారు. ఇట్టి డ్రైన్స్ దగ్గర చెత్త,చెదారం తట్టడం జరిగింది. దానివల్ల మురుగునీరు కాలనీ నందు పొంగిపొర్లడం జరిగింది అని తెలిపారు. అట్టి డ్రైన్స్ నందు పెద్ద,పెద్ద మొద్దులు, చెద్దర్లు వేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే సరూర్ నగర్ చెరువు వద్ద చెత్తను నివారించేందుకు పెద్ద,పెద్ద గ్రిల్స్ నిర్మించాలని కోరారు. అలాగే చెరువు నందు మొద్దులు,చెదర్లు,ఇతర వస్తువులు వేయకుండా జీ.హెచ్.ఏం.సీ. సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం లింగోజిగూడా డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ వద్ద జరుగుతున్న డ్రైన్స్ పనులను పరిశీలించారు. ప్రక్కనే ఉన్న బైరామాల్ గూడ చెరువును కూడా సందర్శించడం జరిగింది. సరూర్ నగర్ చెరువు నందు మూడో గేటు ఎర్పాటు చేయడం జరిగిందని,అట్టి గేటు ఎర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం కోదండరాం నగర్,వీ.వీ.నగర్ కాలనీలు ముంపు సమస్యల నుంచి విముక్తి లభించింది అని తెలిపారు. ఇప్పటికే 80% పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి.వాటిని కూడా ప్రణాళిక బద్దంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా



కమిషనర్ మాట్లాడుతూ వి.వి.నగర్ దగ్గర జరుగుతున్న డ్రైన్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు లేకుండా సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సరూర్ నగర్ చెరువు నందు మొద్దులు,చెద్దర్లు,ఇతర వస్తువులు వేయకుండా చూసుకోవాలి అని ఆదేశించారు. అల్తాఫ్ నగర్ నందు జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. బైరామల్ గూడ చెరువును కూడా రాబోయే రోజుల్లో అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ,కమిషనర్లు అరుణ, రవీందర్, మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, ముద్రబోయిన శ్రీనివాసరావు మరియు సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,శ్రీశైలం యాదవ్,వరప్రసాద్ రెడ్డి,ఆనంద్ గౌడ్,వెంకట్ రెడ్డి మరియు నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ మహారాజ్ 373 వ జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రాష్ట్ర** ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ హైదరాబాదు లోని తన క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ధర్మ పరిపాలన సంస్థ (spdpo) , జై గౌడ్ ఉద్యమం - జాతీయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 373 వ జయంతి ని పురస్కరించుకొని ఆగస్టు 13వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న జయంతి వారోత్సవాల పై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, రాష్ట్ర గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర గౌడ హాస్టల్ పాలకమండలి సభ్యులు అయిలి వెంకన్న గౌడ్, ఎలికట్టే విజయ్



కుమార్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురేళ్ల వెములయ్య గౌడ్, జై గౌడ్ ఉద్యమం జాతీయ, తెలంగాణ %ఢ% ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## బాలానగర్ కార్పొరేటర్

**బాలానగర్ :జులై 26(వాయిస్ టుడే):** వర్షాలు కురుస్తున్న సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా బాలానగర్ డివిజన్ పరిధిలో మల్లారెడ్డి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ లో మల్లారెడ్డి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు గుండె, కంటి, దంత, షుగర్, బీపీ, గర్భ, చర్మ సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



కార్పొరేటర్ మాట్లాడుతూ మారిన జీవనశైలితోపాటు పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హాస్పిటల్స్ సిబ్బంది డాక్టర్ శ్రీ సాయి సవిత, డాక్టర్ పి. సాహితి రెడ్డి, డాక్టర్ మౌనిక, డాక్టర్ దివ్య, డాక్టర్ అంజన, డాక్టర్ శ్రీవాణి తో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, నాయకులు మహమ్మద్ సోఫీ, దుర్గేష్ ముదిరాజ్, మొగుడంపల్లి కిరణ్, కందుల రమేష్, షాహిదా బేగం, నయామునిస్సా, అంజమ్మ, యాదమ్మ, మంజుల, శ్రీ శ్రీ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున చారి తదితరులు పాల్గొన్నారు.





# కార్గిల్ విజయ్ దివస్ తిరంగా మార్చ్ ర్యాలీ నిర్వహించిన బిజెపి మహిళ అధ్యక్షురాలు కీర్తి రెడ్డి

**జూబ్లీహిల్స్ జులై 26 (వాయిస్ టుడే ):** బీజేపీ నాయకురాలు కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో బోరబండలోని కళ్యాణ్ నగర్ నుంచికార్మిక్ నగర్ వరకు తిరంగా మార్చ్ ను చేపట్టారు. ఈ సందర్భంగా కార్గిల్ అమరవీరుల త్యాగాలను, వారి సేవలను కీర్తిరెడ్డి కొనియాడారు.పాకిస్థాన్ సైన్యాన్ని ఇండియన్ ఆర్మీ తరిమికొట్టి ఇప్పటివరకు 24 ఏళ్లు. మన భారతీయ సైనికులు ప్రాణాలకు తెగించి మరీ పోరాడి పాకిస్తాన్ ని గడగడ లాడించారు. సుమారు 73 రోజల పాటు సాగిన యుద్ధంలో, 527 మంది భారత సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారు. మన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గారి పిలుపు మేరకు మనం అప్పటి నుంచి విజయ్ దివాస్ ను జరుపుకుంటున్నాం. మనం ఇక్కడ ప్రశాంతంగా నిద్రపోతున్నాము అంటే, దానికి కారణం, సరిహద్దుల్లో, మన సైనికులు ఎన్నో నిద్రలేని రాత్రులు గడపడం వల్లే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, శ్రీధర్ రెడ్డి, రాజేందర్ రాథోడ్, అనూప్, మధుసూదన్, గణేష్ గౌడ్, జ్యోతి, మల్లిగౌడ్, నవీన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బాలరాజు
- కూకట్పల్లిలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఆందోళన జర్నలిస్టులు బుధవారం నిర్వహించారు.
- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎంకు లేఖలు.....
- పోస్ట్ కార్డు ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు.....



**కూకట్ పల్లిబీ జులై 26(వాయిస్ టుడే):** కూకట్పల్లిలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఆందోళన కార్యక్రమాన్ని బుధవారం జర్నలిస్టులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయుడబ్ల్యూజే-ఐజేయు జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యుజే రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ. కరీమ్, ప్రధాన కార్యదర్శి రంజిత్ల ఆధ్వర్యంలో బుధవారం కేపీహెచ్బీకాలనీలో జరిగిన పోస్ట్ కార్డ్ ఆందోళన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే - ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను వివరిస్తూ రాసిన పోస్ట్ కార్డులను ప్రగతి భవన్ లోని ముఖ్యమంత్రి కేసీఆర్ కు పంపించడం జరిగిందని అన్నారు. అనంతరం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏంఏ. కరీమ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోలీసుల లాఠీ తూటాలను సైతం లెక్కచేయకుండా పాత్రికేయులు ఉద్యమంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం పాత్రికేయుల పనితీరును ప్రశంసించా రని అన్నారు. అంతేకాకుండా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నామని చెప్పుకుంటున్న రాష్ట్రం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది ఏండ్లు గడుస్తున్నా నేటికి పాత్రికేయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ మనసు మార్చుకుని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు హెల్త్ కార్డులు అమలయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలోనే జర్నలిస్టుల సమస్యలను సీఎం కేసీఆర్ కు తెలిసేలా పోస్ట్ కార్డు ఆందోళన చేపట్టినట్లుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణా కమిటి కన్వీనర్ తొట్ల పరమేష్, ఎలక్ట్రానిక్ మీడియా అడహక్ కమిటి సభ్యుడు దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులు మాణిక్యారెడ్డి, గంగరాజు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొనకంచి కృష్ణ, ఉపాధ్యక్షులు ప్రవీణ్, తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరి నవీన్ రెడ్డి, జాయింట్ సెక్రటరి జయకుమార్, హరి, సాగర్ రెడ్డి, సామల రాము, హరి, రాజు, రాము, అంబటి వెంకట్, శ్రీకాంత్, శివకృష్ణ, ప్రవీణ్, మురళి, పవన్, మారుతి సాగర్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బారి వర్షాల నేపథ్యంలో డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ - మద్ది యుగేందర్ రెడ్డి





**పిర్జాదిగూడ, జులై 26 (వాయిస్ టుడే ):** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 11 వ డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా కాలనీలో మల్లికార్జున నగర్ బుద్ధ నగర్ లో అక్కడక్కడ వాటర్ జామై ఉన్న మ్యానువల్స్ ఓపెన్ చేయించి పంపించడం జరిగింది. కాలనీలో రోడ్లమీద ఎక్కడ చెత్త చేదారం లేకుండా క్లీన్ చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం మరియు రాగల రెండు రోజులలో భారీ వర్షాలు ఉండడం వల్ల అందరు జాగ్రత్తగా ఉండాలని కాలని వాసులను కోరుచున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఆదిత్య మోహన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

## కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

**కూకట్ పల్లిబీ జులై 26(వాయిస్ టుడే):** ఇటీవల కురిసిన వర్షాలకి వసంత నగర్ లోని రోడ్ నెంబర్ 4, 5 వద్ద డ్రైనేజీ పొంగడంతో ఆ ప్రాంతాన్ని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం అధికారులతో పరిశీలించారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డ్రైనేజీ



పొంగి ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నూతన పైప్ లైన్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఒకప్పుడు వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ మహానగరం అతలాకుతలం అయ్యేదని, నేడు ప్రణాళిక ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఎక్కడి కక్కడ శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏ. ఈ సాయి ప్రసాద్, హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, వసంత్ నగర్ అధ్యక్షులు నాగేశ్వరరావు, రాము, వెంకటేశ్వరరావు, మురళి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ల రగడ

**బీఆర్ఎస్ నాయకుల కను సన్నల్లోనే డబుల్ బెడ్ రూమ్ ల లాటరీ**

**డబుల్" లో బిఆర్ఎస్ నేతల చరిష్మా....స్థానిక ప్రజా ప్రతి నిధుల చేతి వాటం**

**ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ పంగ ప్రణయ్ కుమార్ మాదిగ**

**పిర్జాదిగూడ,జులై 26 ( వాయిస్ టుడే ) :** డబుల్ బెడ్ రూమ్ ల రగడ పర్వతపూర్ సి పి ఆర్ ఐ రోడ్ లోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద పర్వతపూర్ గ్రామ వాసుల ఆందోళన రోజురోజుకు ఉధృతం అవుతుంది ,గతంలో 2007 లో ఇచ్చిన 60 గజలలో ప్లాట్స్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను దొంగ చాటుగా స్థానికేతరులకు పట్టాలు ఇవ్వ డం పై ఆగ్రహం వ్యక్త పరుస్తున్న స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. డబుల్ బెడ్ రూమ్ ల కొరకు గతంలో మూడు నెలలు ధర్నాలు దీక్షలు చేసిన వారికి అప్పటి బిఆర్ఎస్ ఎం ఎల్ ఏ మలిపెద్ది సుధీర్ రెడ్డి మీకోసమే కడుతునం మీకే కట్టి ఇస్తాం అని చెప్పి నేడు వేరే వారికి డబుల్ బెడ్ రూమ్ పట్టాలు ఇవ్వడం పట్ల గ్రామస్తులు డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బాధితులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ పంగ ప్రణయ్ కుమార్ మాదిగ హాజరై వారికి సంఘీభావం తెలిపారు. బిఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధుల కను సన్నల్లోనే డబుల్ బెడ్ రూమ్ ల డ్రా డ్రామా నడిచిందని పంగ ప్రణయ్ కుమార్ మాదిగ బీ ఆర్ఎస్ నాయకులపై విరుచుక పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హయాం లో 60 గజాల స్థలాల పట్టాలు ఉన్న వారికే డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానన్న బీఆర్ఎస్ నాయకులు వారు చేతి వాటం ప్రద ర్శించి స్థానిక మంత్రి సహాయం తో వేరే ఇతరులకు ఇవ్వటాన్ని ఎమ్మార్పీఎస్ పూర్తిగా తప్పు పడుతుందన్నారు. అసలైన లబ్ధిదారులకు కాకుండా, లోపాయి కారిగా ఏవైతే డబుల్ బెడ్ రూమ్ పట్టాలు ఇచ్చారో వాటిని వెంటనే రద్దు చేయాలని 60 గజాల స్థలాల పట్టాలు ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఈ డబుల్ బెడ్ రూమ్ పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ తరఫున పంగ ప్రణయ్ కుమార్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు పేదల ప్రక్షాన ఉండి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఓయూలో హాస్టల్ మరియు మెస్ భవనాలు నిర్మించాలి

**తార్నాక, ఓయూక్యాంపస్: జులై 26 (వాయిస్ టుడే):** గత వారం రోజులుగా రీసెర్చ్ స్కాలర్స్ మెస్ భవనం శిథిలావస్థకు చేరి పైకప్పు నుండి వాటర్ కారుతున్న యూనివర్సిటీ అధికారులు ఇప్పటికీ ఎటువంటి చర్యలు



తీసుకోలేదని దాన్ని నిరసిస్తూ అదే మురుగుపడిన వాటర్ లో భోజనం చేస్తూ పరిశోధక విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ ఈమధ్య ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు హిమాన్షు ఒక శిథిలావస్థకు చేరినటువంటి ప్రభుత్వ పాఠశాలను బాగుచేయడాన్ని వారు అభినందించారు. కానీ హిమాన్షు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే తెలంగాణలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఇంటర్, డిగ్రీ కళాశాలలు విశ్వవిద్యాలయాలు మొత్తం ప్రభుత్వ విద్యనే భ్రష్టు పట్టిందని పరిశోధక విద్యార్థులు తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కు సవాల్ చేస్తూ చిత్తశుద్ధి ఉంటే ఉస్మానియా యూనివర్సిటీలోని హాస్టల్ మరియు మెస్ భవనాలను సందర్శించి వాటిలో భోజనం చేయాల్సిందిగా విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించని యెడల విద్యార్థులను పెద్ద ఎత్తున కలుపుకొని ఉద్యమాలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య పిడిఎస్యు (విజృంభన) కన్వీనర్ బొడ్డుపల్ల అఖిల్ తెలుగు రీసర్చ్ స్కాలర్స్ చేవెళ్ల యాదగిరి మధు సోషియాలజీ రీసెర్చ్ స్కాలర్స్ గోవర్ధన్ రవి పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం మహిళలు కృషిచేయాలి

## టీపీసీసీ అధికార ప్రతినిధి పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి :జులై 26(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజక వర్గంలోని మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో కలసి టీపీసీసీ అధికార ప్రతినిధి పీసీసీ



సభ్యులు డా. సత్యం శ్రీరంగం కార్యాలయంలో బుధవారం సమావేశమై మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకంపై చర్చించి కమిటీలను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు శోభ, కేపీహెచ్ బి డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా రజిత, బాలాజీ నగర్ డివిజన్ మారుతి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షురాలు భారతమ్మ, మూసాపేట డివిజన్ అధ్యక్షురాలు జోజమ్మ, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షురాలు జ్యోతి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, బాలానగర్ డివిజన్ అధ్యక్షురాలు రేణుక, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షురాలుగా కృష్ణవేణి, బేగంపేట డివిజన్ అధ్యక్షురాలు రాధను ఎన్నిక చేసినట్లు తెలిపారు.

## చందాపూర్ రాజుకి ఆర్థిక సాయం అందజేత

### మక్తల్ ముదిరాజ్ జర్నలిస్ట్‌ల సంఘం ఆధ్వర్యంలో...



**మక్తల్ జూలై 26 (వాయిస్ టుడే):** మక్తల్ మున్సిపల్ పరిధిలో ఉన్న చందపూర్ గ్రామం వాసి రాజుకు మక్తల్ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం తరపున ఆర్థిక సహాయం గత కొన్ని రోజుల ముందు మక్తల్ నల్లజానమ్మ టెంపుల్ దగ్గర విధులకోసం రోజువారి కూలీగా వెళుతున్న సమయంలో రోడ్డుపక్కన వెళ్తున్న రాజుకు అటునుంచి వస్తున్న లారీ రాజును ఢీకొనడంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి అసలే కటిక పేదరికం రోజు కూలికి వెళ్తే గాని నడవని ఇల్లు, ఆదుకొనే నాధుడే లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మా ముదిరాజ్ జర్నలిస్టు సంఘం దృష్టికి రావడంతో ఇట్టి విషయానికి చెలించి మక్తల్ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు వల్లంపల్లి శివశంకర్ గౌరవ అధ్యక్షులు అంజన్ ప్రసాద్, సలహాదారులు వాకిటి అంజయ్య ఆచారి, డి.సురేందర్, ప్రధాన కార్యదర్శి వర్కుర్ రాజు, ఉపాధ్యక్షులు తిరుపతి ఆంజనేయులు, కోశాధికారి తిరుపతి వెంకటేష్,కార్యదర్శులు క్షీరానంద్,లింగప్ప,గాసం నరసింహ, ముదిరాజ్ జర్నలిస్టులు వెంకట్రాములు, డి.రాము, ప్రదీప్, శంకర్, శివ, సందీప్,అమ్మపల్లి క్రిష్ణ,వాకిటి రాజు, రాంకోటి,నరేష్, కార్తీక్, తదితర ముదిరాజ్ జర్నలిస్టులు కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.

## డ్రంక్ డ్రైవర్‌కి మూడు రోజులు రోజుల జైలు శిక్ష..!



**పెద్దపల్లి జిల్లా: జూలై 26 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని:** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ డ్రైవ్ లో దొరికిన కొత్తకొండ శంకర్ ను ఈ రోజు సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదా వరి ఖని, డి.వెంకటేష్ ముందు హాజరుపరుచగా రెండవ సారి మరియు అధిక మోతాదు లో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినందున మూడు రోజుల జైలు శిక్ష విధించారు. భవిష్యత్‌లో మళ్లీ మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష ఎక్కువగా విధించడంతో పాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## జామ్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇన్చార్జ్ సయ్యద్ హైదర్



**నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) జూలై 26:** నిర్మల్ జిల్లా ఇంచార్జ్ కన్వీనర్ సయ్యద్ హైదర్‌గారు సారంగపూర్ మండలంలోని జామ్ గ్రామంలో గల గురుకుల పాఠశాలను బుధవారం సందర్శించినారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు వున్నాయ అని అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ రామ కళ్యాణి గారిని మరియు సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ ముసెబ్, యూత్ వింగ్ కన్వీనర్ ఆఖీప్ ఖాన్, నాయకులు రవీందర్, మైఖేల్, జిబ్రాయిల్, సోఫి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పు ప్రాంత ప్రజలకు 10 కీలోల బియ్యం పంపిణీ ..

### డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు



**పెద్దపెల్లి జిల్లా: జూలై 26 (వాయిస్ టుడే న్యూస్):** రామగుండం నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ఆపద్బాంధవుడు లాగా ప్రజలకు అభయ హస్తం అందిస్తు ప్రజలకు ధైర్యంగా భరోసా రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ నిలుస్తున్నరని రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు రామగుండం జెన్ కో ప్లాంట్ యాష్ కట్ట తేగి నీట మునిగిన సుభాష్ నగర్,మొయిన్ నగర్ లో 100 కుటుంబాలకు 10 కీలోల చోప్పున బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు మాట్లాడుతూ... రామగుండం జేన్ కో యాష్ పాండ్ కట్ట తెగి నీట మునిగిన కాలనీలను మంగళవారం ఎమ్మెల్యే చందర్ పరిశీలించారనీ వెంటనే మున్సిపల్ సిబ్బందిని,రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేయించారన్నారు. ఎమ్మెల్యే అదేశాల మేరకు ఇండ్లలోకి నీరు వచ్చిన 100 కుటుంబాలకు తక్షణ సాయంగా పది కిలోల బియ్యం అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన సహాయం అందిస్తాం అన్నారు బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులంతా సిద్ధంగా ఉన్నమని చెప్పారు. ఈ కార్యక్రమం లో నాయకులు శంకర్ గౌడ్ అనంద్ వీరాలాల్ శంకర్ చందు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్‌ల పితామహుడు చత్రపతి సాహుమహారాజ్ ఆలోచన విదానం అనుసరనీయం

### అడ్వకేట్ జగన్ మోహన్, అధ్యక్షులు బిఎస్పీ నిర్మల్ జిల్లా



**నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) జూలై 26:** నిర్మల్ జిల్లా కేంద్రంలో భవనంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ గారు సమావేశంలో మాట్లడుతూ... రిజర్వేషన్ పితామహుడు చత్రపతి సాహుమహారాజ్ 1902, జులై 26న మహారాష్ట్రలోని కొల్లాపూర్ సంస్థానం లో రిజర్వేషన్ అమలుపరిచిన మహనీయుడు అని,నేడు పార్టీ రిజర్వేషన్ దినోత్సవం జరుపుకుంటామని,చత్రపతి శివాజీ మహారాజ్ గారి ఆలోచనవిదానం ముందుకు తీసికెల్లారని కొనియాడారు. నేటికి సబ్సిడి రుణాలలో విద్యా,వైద్యం,రాజకీయ రంగాలలలో కూడ వివక్ష చూపుతున్నారని గూర్చి మొసలి కన్నిరు కారుస్తున్నయని,ప్రతి విషయంలో కూడ ప్రభుత్వాలు మోసం చేస్తున్నారు అని ఆరోపించారు,కెంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాదని, బిసిలను అబివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే బి.సి లు దరాఖాస్తు పెట్టుకున్న రుణాలు మంజురు చేయాలి అని డిమండ్ చేశారు, 2017లో బిసి సబ్ ప్లాన్ కు చట్ట బద్దత తీసుకువస్తానని ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోలేదు అని ఆరోపించారు, కేంద్రం హమీలకే పరిమితం అయ్యయని, రాజ్యాదికారం బిసి ల చేతిలో లేక పోవడం వల్ల ఇలా జరుగుతుంది అని రాజ్యాదికారం కోసం పాటుపడాలి అని అన్నారు. 1917లో ఉచిత నిర్బందవిద్య,1919 లో కులాంతర, మతాంతర వివాహలను కూడా ప్రోత్సహిం చారని, 1920లో జోగిని నిరోదక చట్టం తెచ్చారని,సాంకేతికంగా కూడ మార్పులు తెచ్చిన మహనీయులు సాహుమహరాజు అని కొనియాడారు, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కూమార్ సార్ బిసి లకు రానున్న ఎన్నికలో 60 నుండి 70 సీట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపనున్నామని గారు అన్నారని, బహుజనులకు రాజ్యాధికారం బిఎస్పీ తోనే సాధ్యమని అన్నాడు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మార రాజన్న, మహిల కన్వీనర్ లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నెర రాజన్న, నియోజక వర్గ ఇంచార్జీ నిమ్మ గణేష్, కరుణ, సునిత, మహేషే, గంగామణి, గంగాకిషన్, గంగాదర్ మరియు బి.సి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పరీక్షకు హాజరైన వాహనదారుల అందరికీ లర్నింగ్ లైసెన్స్ పంపిణీ ప్రక్రియ ప్రారంభం

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లర్నింగ్ లైసెన్సులను అందజేసిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

### దుబ్బాక చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అమలు



**దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 26:** సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్ రావు సంకల్పిస్తున్న డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్ ప్రక్రియ వేగవంతం ఇకనుండి క్రమక్రమంగా 12 689 మంది మహాభారతం అందజేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సిబ్బంది దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పరీక్షకు హాజరైన దాదాపు 300 మందికి లర్నింగ్ లైసెన్సులు అందజేసిన దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్ రావు.

### దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు

## సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**దుబ్బాక (వాయిస్ టుడే)న్యూస్ జూలై 26:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల హైమత్ నగర్ గ్రామానికి చెందిన పఠాన్ నన్ని ఖాన్ బిజెపి మండల అధ్యక్షులు పోతరాజు కిషన్ గారి చేతుల మీదగా 80,000/- రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన రోగులు కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటే దానికి సంబంధించిన బిల్లులు మాకు ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో అందజేస్తే ఎమ్మెల్యే చొరవతో బాధితులు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి కార్యకర్తలు అనిల్ రెడ్డి జావీద్ మరియు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్ల కాపరులకు కవర్లను పంపిణీ చేసిన ముత్యాల జగన్ రెడ్డి



**గాన్నేరువరం, జూలై 26 ( వాయిస్ టుడే):** గన్నేరువరం మండలం హన్మాజిపల్లి గ్రామంలోనీ గొర్ల కాపరి సోదరులందరికి ఎం న్ ఆర్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల జగన్ రెడ్డి కవర్లు అందజేసినారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గొర్ల కాపర్లు శివారు ప్రాంతాల్లో గొర్లను మెపే క్రమంలో ఈ వర్షాకాలంలో తడిసి అనారోగ్యానికి గురవతున్నారని కాబట్టి వారు వర్షంలో తడవకుండా ఉండటం కోసం తమ వంతు సహాయంగా ఫౌండేషన్ ద్వారా కవర్లు అందించామని తెలిపారు. కవర్లు అందుకున్న గొర్ల కాపర్లు సంతోషంతో తమ పట్ల ఇంత శ్రద్ధ చూపించిన ముత్యాల జగన్ రెడ్డి ధన్యవాదములు తెలియజేసారు,. ఈ కార్యక్రమంలో బూట్ల జగన్ మోహన్,వీరగోని వెంకటేష్,యాదవ సంఘం అధ్యక్షులు తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్, బామండ్ల రాజు, బూంపెల్లి గోవర్ధన్ రెడ్డి, కాంతాల స్వామి రెడ్డి, కాంతల శ్రీనివాస్ రెడ్డి, నందికొండ సురేందర్ రెడ్డి,దాసరి అనిల్, యాదవ సంఘం సభ్యులు కేశవేణి మల్లయ్య, తమ్మనవేని రాజయ్య, తమనవేని సంపత్ , దాసరి నర్సయ్య, తమ్మనవేని లచ్చయ్య ,కేశవేణి ఐలయ్య, కేశవేణి సమ్మయ్య, దాడి రాజు, దాడి మహేందర్, కేశవేణి రాజయ్య, దాడి పోచయ్య, తోటపల్లి మల్లేష్ పాల్గొన్నారు.

## విహారయాత్రలో విషాదం. ఒకరు మృతి..!



**పెద్దపల్లి జిల్లా :జులై 26 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని:** ప్రమాదవశాత్తు వాటర్ ఫాల్స్ లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దపెల్లి జిల్లా సబితం వాటర్ ఫాల్స్ వద్ద బుధవారం చోటుచేసుకుంది.

కరీంనగర్ లోని కిసాన్ నగర్ కు చెందిన మానుపాటి వెంకటేష్ స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్స్ సందర్శనకు రాగా ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. వాటర్ ఫాల్స్ వద్ద ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు పర్యాటకులు చెబుతున్నారు.. నీటి ప్రవాహం అధికంగా ఉందని ఎవరు సందర్శనకు రావద్దని పోలీసులు ఎన్ని మార్లు విన్నవించిన పర్యాటకులు పట్టించుకోవడం లేదని పోలీసు చెబుతున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియవలసి ఉంది.

## భారీ వర్షాలు దృష్ట అప్రమత్తంగా ఉండాలి

### వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల జిల్లా బ్యూరో(జులై 26)వాయిస్‌టుడే:** జగిత్యాల జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అం శాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్య మాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయ కుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవ ద్దని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కమ్మనురు బ్రిడ్జి వద్ద గోదావరి యొక్క నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.అనంతరం బీర్పూర్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.

## ఇంకుడు గుంతల నిర్మాణం న్యూ వెల్మల్ సమావేశం



**నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) ప్రతినిధి సతీష్ జూలై 26:** సోన్ మండల్ అన్ని గ్రామల పంచాయతీ కార్యదర్శులు న్యూ వెల్మల్లో సమావేశం ఏర్పాటు చేసుకొని రేపు మండల స్థాయిలో జరగబోయే మాస్ కమ్యూనిటీ, సోఫిట్స్, హార్వెస్టింగ్ సిస్టం గురించి కార్యదర్శులకు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో సో న్ ఎంపీడీవో ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అపర మొత్తంగా ఉండాలి..!

### పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి




**పెద్దపల్లి జిల్లా: జులై 26 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని:** పెద్దపల్లి మంచిర్యాల జిల్లా ప్రజలను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాగల 24-48 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు.

# మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసిన రాష్ట్ర డీలర్ల సంఘం నాయకులు

**కరీంనగర్ టౌన్, జూలై 26 ( వాయిస్ టుడే):** రేషన్ డీలర్ల ప్రధాన డిమండ్ ఐన గౌరవ వేతనం గురించి సీఎం జులై చివరి వారంలోగా రాష్ట్ర ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి డీలర్లకు న్యాయం చేస్తానని బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ హామీ ఇచ్చిన నేపథ్యంలో కరీంనగర్ లోని మంత్రి గంగుల గృహంలో రాష్ట్ర అద్యక్షులు బత్తుల రమేశ్ బాబు మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్, రెడ్డిమల్ల హన్మాండ్లు, బండారి వెంకటేశ్ మర్యాదపూర్వకంగా కలిసి అట్టి హామీ విషయమై చర్చించారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ డీలర్ల ప్రదాన డిమాండ్ గురించి ఇప్పటికే రెండు సార్లు మంత్రివర్గ ఉపసంఘం(మినిస్టర్స్) మెంబర్లతో చర్చించటం జరిగిందని, వీలయినంత తొందరలోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ప్రదాన కార్యదర్శి మద్దెల నర్సయ్య,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు రమేశ్, కరీంనగర్ జిల్లా కార్యవర్గ ప్రతినిధులు గాలి గట్టయ్య, కూర ధర్మరాజు, మేకల శ్రీనివాస్, దామోధర్, వరంగల్ జిల్లా ప్రతినిధులు వేంకటేశ్వర్లు, మహేష్, కరీంనగర్ జిల్లా ప్రతినిధులు శ్రీనివాస్,విజయ్ పాల్గొన్నారు




# నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలు భేష్

## ప్రశంసించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి.. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**నిజామాబాద్ జిల్లా జులై 26 (వాయిస్ టుడే):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందిస్తున్నారని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశంసించారు. పేదలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు. జనరల్ ఆసుపత్రిలో రూ.1.95 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫైర్ సేఫ్టీ సిస్టం పనులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మేయర్ నీతూకిరణ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జోస్ ఆలుక్కాస్ జ్యూవెల్లరీ సంస్థ రోగుల సేవల కోసం ఆసుపత్రికి వితరణ చేసిన సుమారు రూ.30లక్షల విలువ చేసే బస్సును ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం, రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ లకు వైద్య సేవలు అందించేందుకు సమకూర్చిన సంచార అంబులెన్స్ ను, జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమ్యులేషన్ వర్క్ షాప్ మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు అంకితభావంతో సేవలందిస్తూ, నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి రాష్ట్రంలోనే మంచి పేరు పొందిందని అన్నారు. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి



తీసుకెళ్లారని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తూ, తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దాతలు సమకూర్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ రోగులకు మరింత మెరుగైన సేవలందించాలని ఆసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ కు సూచించారు. ఆసుపత్రిలోని డయాగ్నొస్టిక్ విభాగం అందిస్తున్న అత్యుత్తమ సేవలకు గాను న్యాక్ అక్రిడిటేషన్ గుర్తింపు లభించడం పట్ల మంత్రి అభినందించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ గా ప్రతిమరాజ్ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమెకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సుదర్శన్, డిసిఎంఎస్ చైర్మన్ మోహన్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు బుస్సా ఆంజనేయులు, తోట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏలను క్రమబద్ధీకరణను హర్షిస్తూ కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

**దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 26:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రం లోని సీఎం కేసీఆర్ చిత్రపటానికి పలాభిషేకం చేసిన వీఆర్ఏలు ఎంతో హర్షణీయమైన వ్యక్తం చేశారు వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరణ చేస్తూ వివిధ శాఖల్లో నియమించడం హర్షించ తగ్గ విషయం అని వీఆర్ఏల సంగం మండల అధ్యక్షుడు కి నీరుటి యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించి వివిధ శాఖల్లో ఉద్యోగులుగా ఇవ్వడమే కాకుండా ప్లేస్కేలను వర్తింప చేయడంపై సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు తమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించిన సీఎం కేసీఆర్ కు వీఆర్ఏ కుటుంబాలు రుణపడి ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్రీనివాస్ రాజేష్ కనకరాజు బాలమణి మమత రజిత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.అరుణశ్రీలి



**పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెద్దపెల్లి జూలై 26:** పెద్దపల్లి జిల్లా నూతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా జె.అరుణశ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జె.అరుణశ్రీ పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



## చేల్లాపూర్ వద్ద బురద మాయంగా మారిన రోడ్డు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 26:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చెల్లాపూర్ వద్ద బురద మాయంగా మారిన రోడ్డు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారిపై నీరు నిలిచి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఎప్పుడు ఎక్కడ పడిపోతామో తెలియని పరిస్థితి నెలకొంది భయం భయంగా మారిన రోడ్డు పై వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమాత్ లో చేపట్టాలని వాహనదారులు మరియు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన తాళ్ళపల్లి మనోజ్ గౌడ్



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై 26( వాయిస్ టుడే):** సుల్తానాబాద్ మండలం రాజీవ్ రహదారిపై కాట్నపల్లి గ్రామ ఇటుక బట్టిల వద్ద లారీ, బైక్ ఢీకొనగా ఇద్దరు యువకులు రేగడి మద్దికుంట కి చెందిన కుర్ర రాము, నర్సాపూర్ కి చెందిన యాదగిరి రాజు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడిన వారిని తక్షణమే అంబులెన్స్ లో ఎక్కించి కరీంనగర్ ఆస్పత్రికి తరలించిన తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

## శత్రువుల గుండెల్లో వణుకు పుట్టేలా పోరాడి అమరులైన వీర సైనికులకు ఘన నివాళులు

### సౌదీ తెలంగాణ ఫోరం కమిటీ ప్రధాన కార్యదర్శి ఏఆర్ భార్గవ

**గంభీరావుపేట జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి):** భారత దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ, తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దాయాది దేశ శత్రువుల కుట్రలను తిప్పి కొట్టారని సౌదీ తెలంగాణ ఫోరం కమిటీ ప్రధాన కార్యదర్శి అనుమల్ల రాజేశం భార్గవ అన్నారు. ఆయన కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు భారతదేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులకు పాదాభివందనాలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. దేశం వైపు చూడాలంటే శత్రువుల గుండెల్లో వణుకు పుట్టేలా పోరాడి వీరమరణం పొందిన 527 వీర సైనికులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.



## తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక సోషల్ మీడియా ఇంచార్జ్ నూతన నియామకం



**కరీంనగర్ టౌన్, జూలై 26 ( వాయిస్ టుడే):** తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా కరీంనగర్ కిషన్ నగర్ కు చెందిన గడ్డం విరేందర్ ను నియమించడం జరిగిందని కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి తెలిపారు.ఈ సందర్భంగా పాల్గొన్న తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ గడ్డం విరేందర్ గారు గత కొన్ని రోజులగా సంఘానికి సేవలు చేస్తూ నాయీబ్రాహ్మణులకు ఎక్కడ అవసరం ఉన్న అక్కడ నాయకులందరిని కలుపుకొని కులం సంఘియులకు సమాజిక సేవా చేస్తూ చురుకుగా పని చేస్తున్నారని వారు అన్నారు ఇప్పుడు కూడ సోషల్ మీడియా ద్వారా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా సంఘియులకు తేలియజేసే బాధ్యతను విజయవంతంగా చెయ్యాలని ప్రతి కుల సంఘం కూడ సోషల్ మీడియా విభాగం ఎర్పాటు చేసుకుని ముందుకు పోతున్నాయని వారు అన్నారు సందర్భంగా గడ్డం విరేందర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి శ్రీరాముల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాముల బాలసురేందర్, నగర ప్రధాన కార్యదర్శి నడిగొట్టు కుమార్, జిల్లా కార్యదర్శి సమ్మెట లక్ష్మణ్ తదితరులు గడ్డం విరేందర్‌కు అందరూ కలిసి అభినందనలు తేలిపారు.

## దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు యువతి యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు అందిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 26:** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ సిద్దిపేట కార్యాలయంలో 206 మందికి లర్నింగ్ లైసెన్స్ పత్రాలను బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్ గౌడ్ మెంబర్ హర్షద్ హుస్సేన్ దుబ్బాక మండల పార్టీ యూత్ ఇంచార్జ్ అంబటి జగన్ గౌడ్, దుబ్బాక మండల టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మర్కంటి నవీన్, చందు రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు నంట పరమేశ్వర్ రెడ్డి, మిరుదొడ్డి మండల్ కోఆప్షన్ నెంబర్ ఎండి హైమద్, దుబ్బాక మండల సోషల్ మీడియా అంబటి రఘువరన్ గౌడ్, కలసి అందజేశారు.

## సీజన్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోండి

### జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశం...



**పెద్దపెల్లి జిల్లా: జూలై 26 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని:** జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ముజామిల్ ఖాన్ న్యూ పోరట్ పల్లి గ్రామంలో సందర్శించిన క్రమంలో అధిక వర్షాల కారణంగా గ్రామంలోని ప్రజలకు మెడికల్ క్యాంపు నిర్వహించాలని ఆదేశించగా మెడికల్ సిబ్బంది నిర్వహించిన మెడికల్ క్యాంపు ఈరోజు తాసిల్దార్ రామగుండం సిఐ రామగుండం మరియు గిరిధవార్-వన్ రామగుండం సందర్శించడం జరిగింది

## వీఆర్ఏలకు మద్దతు తెలిపి రోడ్డుపై ధర్నా రాస్తారోకో చేపట్టారు



**దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 26:** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మూడెకరాల భూమి ఇంటికొక ఉద్యోగం ఎక్కడ ఇచ్చారు ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నామని కాంగ్రెస్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం అన్నారు బుధవారం మిరదొడ్డి మండల కేంద్రంలో వీఆర్ఏల వారసత్వం ఉన్నవారికి వీఆర్ఏలను తొలగించి అసలుదారుకు మాత్రమే అందించడం పట్ల వీఆర్ఏలకు మద్దతు తెలిపి రోడ్డుపై ధర్నా రాస్తారోకో చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకపక్ష పాలన చేయడం సరికాదని మండిపడ్డారు. ప్రజలకు ఎలాంటి మేలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక జీవులను విలువలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలపై భారం వేస్తున్నారని అన్నారు. ఏకపక్ష పాలన చేయకుండా వీఆర్ఏలకు వారసత్వం వాటాను అందించేలా కృషి చేయాలన్నారు లేనియెడల కాంగ్రెస్ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారసత్వపు వీఆర్ఏలు నాగరాజు ఐలయ్య రాములు కాంగ్రెస్ నాయకులు సుదర్శన్‌తో పాటు పలువురు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బహుదూర్ కాలేజీలోని వంతెనను సందర్శించిన దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ, (వాయిస్ టుడే):** గత నాలుగు రోజులుగా ఎడతెరిపు వర్షాల కారణంగా ములుగు రోడ్డులోని లాల్ బహదూర్ కళాశాల నుండి నాల ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆ ధాటికి నాల వంతెన దెబ్బతిని ప్రమాదకరమైన స్థాయిలో ఉందని కళాశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ దృష్టికి తీసుకురాగ హుటాహుటిన సంఘటన స్థలాన్ని సందర్శించి వంతెనను పరిశీలించి అందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డి.హెచ్ రావు, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఓటింగ్ యంత్రాలను పరిశీలించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు..



**కామారెడ్డి జిల్లా, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఈవీఎం యంత్రాల ప్రచారంపై రాజకీయ పార్టీల నాయకులు గ్రామాలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2,3 వ తేదీలలో ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామన్నారు . పోలింగ్ కేంద్రాలలో బూతు స్థాయి అధికారులు అందుబాటలో ఉంటారని తెలిపారు అక్టోబర్ 1 నాటికీ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో 1500 మంది కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసుకునే వీలుందని అన్నారు. జిల్లాలో 790 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు . బి.ఎల్.ఓ.లకు శిక్షణ ఇచ్చామని చెప్పారు ఎల్లారెడ్డి నియోజకవరంల్లో 95 శాతం ఓటర్ల జాబితాకు ఆధార్ అనుసంధానం అయ్యిందని తెలిపారు. 2023 ఆగస్టు 21 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు. అక్టోబర్ 4 న తుది ఓటర్ల జాబితా విడుదల అవుతుందని, ఆ జాబితా ప్రకారమే వచ్చే ఎన్నికలు జరుగుతాయని అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్ లోని ఈ.వి.ఎం. ప్రదర్శన కేంద్రం ను కలెక్టర్ తో పాటు వివివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటింగు యంత్రాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు నరేందర్, అనిల్ కుమార్, సురేష్, కాసిం అలీ, బాలరాజు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పౌర సరఫరాల అధికారిగా మల్లికార్జున్ బాబు



**కామారెడ్డి జిల్లా, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారిగా మల్లికార్జున్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతవరకు భద్రాద్రి కొత్తగూడెంలో డి.ఎస్.ఓ.గా పని చేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. సహాయ పౌర సరఫరాల అధికారిగా నిత్యానంద్ కూడా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంతవరకు పనిచేసిన ఏ.ఎస్.ఓ. వెంకటేశ్వర్లు నిజామాబాద్ కు బదిలీ పై వెళ్లారు. ఇంతవరకు నల్గొండ లో పనిచేసిన నిత్యానంద్ కామారెడ్డికి బదిలీ పై వచ్చారు.

# కామారెడ్డి జిల్లాలో దోపిడీ దొంగల బీభత్సం



**కామారెడ్డి జిల్లా, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి):** జిల్లాలో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. బీర్కూర్ మండలం రైతు నగర్‌లో దంపతులను హత్య చేశారు. కిరాణా షాపు నిర్వాహకుడు నారాయణ దంపతులను దారుణంగా హత్య చేసి చంపారు. మంగళవారం రాత్రి వెనకవైపు నుంచి ఇంట్లోకి దుండగులు ప్రవేశించారు. నారాయణ భార్యను చీరతో ఉరేసి దుండగులు చంపారు. నారాయణను పదునైన ఆయుధంతో కొట్టి చంపారు. దోపిడీ దొంగల పనే అని స్థానికులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రణాళికాబద్ధంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి

- ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ 2 వారాల్లో పూర్తి చేయాలి
- ప్రతి ఎకరానికి ఆయిల్ పామ్ మొక్కలకు, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రైతులకు వివరించాలి
- అంతర్ పంటల సాగు పై అవగాహన కల్పించాలి
- ప్రతి రైతు వేదిక వద్ద 10 రోజులలో మౌళిక వసతులు కల్పించాలి
- ప్రతి శుక్రవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలు, రైతు వేదికల వినియోగంపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పెద్దపల్లి జూలై 26:(వాయిస్ టుడే):** జిల్లాలో ఆయిల్ పామ్ లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో క్లస్టర్, డివిజన్ వారీగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటల సాగు, రైతు వేదికల వినియోగంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నదని, ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభదాయకం అని, రైతులు ప్రత్యామ్నాయ పంట క్రింద ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. 1991 సంవత్సరంలో భారత దేశం 30 శాతం తినే నూనె దిగుబడి చేసుకుంటే, నేడు మన దేశం 97 శాతం తినే నూనె దిగుబడి చేసుకుంటున్నామని, ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు, దేశానికి ఆర్థికంగా దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయిల్ పామ్ సాగు పై విస్తృత సమావేశం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే రివ్యూ సమావేశం నాటికి ప్రతి క్లస్టర్లో 10 ఎకరాలకు పైగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ క్లస్టర్ పరిధిలో ఉన్న 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న పెద్ద రైతులను, ప్రజా ప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలను వివరిస్తూ ప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి మూడు సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పోందవచ్చుని, మూడవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం అందించే సబ్సిడి, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి అందించే 4 వేల 200 రూపాయల ప్రోత్సాహకం గురించి రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి తప్పనిసరిగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు వారి క్లస్టర్ పరిధిలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కల ప్లాంటేషన్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు వల్ల వచ్చే ఆదాయం గురించి రైతులతో మాట్లాడి ఎంత దిగుబడి వస్తుంది, ఎంత లాభం వస్తుంది విపులంగా చర్చించి ప్లాంటేషన్ చేసే విధంగా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు నూతన విధానాలతో రైతులకు అవగాహన కల్పించాలని, గతంలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతుల పొలాల వీడియోలు, వాళ్ళు ప్రస్తుతం సంపాదిస్తున్న ఆదాయ వివరాల వీడియోలను రైతులకు చూపించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 54 రైతు వేదికలలో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్లు మొదలగు మౌళిక వసతుల లోటు ఎక్కడైనా ఉంటే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. వ్యవసాయ అంశాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన పరిజ్ఞానం అందించే విజ్ఞాన కేంద్రాలుగా రైతు వేదికలు పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. రైతు వేదిక పరిధిలోని క్లస్టర్ పరిధిలో ఆధునిక పద్ధతులను వినియోగిస్తూ మంచి లాభాలు ఆర్జించిన రైతుల వివరాలు ఫోటోలతో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉన్న, ఉండే సమయాన్ని వివరిస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు కొంత సమయం అందుబాటులో ఉండి రైతులతో చర్చించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శుక్రవారం రైతు వేదికలో తప్పనిసరిగా రైతులతో ఆధునిక సాగు పద్ధతులు, వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాలకు మండల వ్యవసాయ అధికారులు మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ ఏడిలు హాజరుకావాలని అన్నారు. రైతు వేదికలలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నివారించాలని, బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేసి కలర్ చాకులతో వివరాలు ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి హార్టికల్చర్ అధికారి ఏ.జ్యోతి, రామగుండం, మంథని హార్టికల్చర్ అధికారి జె.శ్రీకాంత్, వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ.లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యపై బోరు గురించి సూపరిండెంట్‌కు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం

**కామారెడ్డి జిల్లా:జులై 26(వాయిస్ టుడే ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నేడు కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గారికి ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యపై బోరు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మొర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ అవదూత నరేందర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో నీటి సమస్య ఉన్న విషయం తెలుసుకొని సమస్య తీర్చాలని సుపరిండెంట్ కు విన్నవించమని అన్నారు. సుపరిండెంట్ కూడా రోజుకి రెండు టాంకర్‌ల నీరు మున్సిపల్ నుండి పోయించుకుటున్నట్టు తెలిపారని, ఈ లెక్కన ఒక్కో టాంకర్ కి 300 వేసుకున్నా రోజుకు 600 నెలకి 18000 రూపాయలు ఇలా వృదా ఖర్చు కన్నా బోర్ వేయించాలని కోరామని అన్నారు. ఒక వేళ ప్రభుత్వం బోర్ వేయించే స్థితిలో లేకపోతే బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కా టిపల్లి వెంకట రమణ రెడ్డి సహకారంతో బోర్ వేయిస్తమని సుపరిండెంట్ కు చెప్పమని అడగడంతో సుపరిండెంట్ కలెక్టర్ తో మాట్లాడి చెప్తామని హామీ ఇచ్చారని అన్నారు.



# సమస్య వలయంలోసంక్షేమ హాస్టల్...సర్వే నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు




**కామారెడ్డి జిల్లా, జులై 26(వాయిస్ టుడే ప్రతినిధి):** అఖిల భారత విద్యార్థి సమైక్య కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి సంక్షేమ హాస్టల్ బి సి ఏ హాస్టల్ ను సర్వే నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు... ఈ సందర్భంగా హాస్టల్లో సమస్యలతో పాత బిల్డింగ్ తో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అదేవిధంగా ధరలు పెరుగుతున్న మెనూ కు అనుగుణంగా మెనూ చార్జీలు ప్రభుత్వము పెంచడం లేదని చాలీచాలని ఆకలితో విద్యార్థులు రోజులు గడుస్తున్నాయని వారన్నారు. అదేవిధంగా రాత్రిపూట వాచ్మెన్ లేక అనేక ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారని సీజన్ వ్యాధుల వల్ల విద్యార్థులకు అనారోగ్యాలకు గురవుతున్న జిల్లా అధికారులు కానీ స్థానిక వార్డెన్ గాని పట్టించుకున్న పరిస్థితి లేదని హాస్టల్లో ఉన్నటువంటి పదో తరగతి విద్యార్థులకు ఇప్పటివరకు గత సంవత్సరం నుండి ట్యూషన్ లేదని వారన్నారు .అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలను పెంచాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. అదేవిధంగా హాస్టల్ భవనం పైకప్పు పెచ్చులూడిపోతున్న వాటిని మరమ్మతు చేయాలని, విష జ్వరాల నుండి విద్యార్థులకు వారం ఒక్కసారి డాక్టర్ ను నియమించాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా బెడ్ షీట్ సంవత్సరానికి సరిపడు నోటుబుక్స్ పెట్టెలు ప్లేట్లు నూతనవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని సర్వేలో భాగంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్,జస్వంత్ స్వాతిక్, రాజ్ ,రిత్విక్ ,నర్సింలు,సంపత్ రాజు,ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు..



**కామారెడ్డి జిల్లా, జులై 26(వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సమస్యల పై జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్యలు వివరించడం జరిగింది. ముఖ్యంగా నీటి సమస్యపై గత 10 సంవత్సరాల నుండి రోజు టాంకర్ లతో నీరు పోస్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం కోసం బోరు ఏర్పాటు చేయలేదని ఇకనైనా శాశ్వత పరిష్కారం చుపెట్టాలని వున్నవించడం జరిగింది. అదే విధంగా కామారెడ్డిలో నూతనంగా ప్రారంభించబోయే వైద్య కళాశాలను జిల్లా ఆసుపత్రిలో ప్రారంభించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది కాబట్టి పాత కలెక్టరేట్ భవనంలో ప్రారంభించడం వల్ల విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని విన్నవించడం జరిగింది. కలెక్టర్ జితీశ్ వి పాటిల్ సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం జరిగింది.

# గంప శశాంక్ పుట్టినరోజు సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



**కామారెడ్డి జిల్లా, జులై26(వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి పట్టణ మైనార్టీ, యువజన విభాగం ఆధ్వర్యంలో గంప శశాంక్ పుట్టినరోజు పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ మజీద్ యూసుఫ్ నుండి బిక్కనూర్ మండల కేంద్రంలోని గార్డెన్ వరకు బైకులతో, కార్ల ఆటోలలో ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ మైనార్టీ విభాగం జనరల్ సెక్రెటరీ మజీద్ మాట్లాడారు కామారెడ్డి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కుమారుడు గంప శశాంక్ పుట్టినరోజు సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ మజీద్ యూసుఫ్ వద్ద నుండి భిక్కనూర్ గార్డెన్ వరకు ర్యాలీగా వెళ్లడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎలక్షన్లలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ని లక్ష ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ మైనార్టీ విభాగం. యువజన విభాగం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బ్రేకింగ్ న్యూస్ పట్టణ సీఐపై జిల్లా జడ్జ్ సీరియస్..

**కామారెడ్డి జిల్లా, జులై26(వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డిలో ఫోక్సో కేసులో బాధితు రాలికి రక్షణ కల్పించి భరోసా ఇవ్వాల్సిన అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై కామారెడ్డి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ సీరియస్. బాధితురాలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహారించినందుకు కామారెడ్డి పట్టణ సిఐ నరేష్ పై 15 రోజుల్లో క్రిమినల్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా జడ్జి. పట్టణానికి చెందిన ఓ బాలికపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో షరతులతో కూడిన బెయిల్‌తో బయటకు వచ్చిన సయ్యద్ అబ్దుల్ అలీమ్ అనే నిందితుడు. నిందితుడు సయ్య ద్ అబ్దుల్ అలీమ్ షరతులు పాటించకుండా మళ్లీ బాధితురాలి కుటుంబ సభ్యులను వేధి వేధించడం తో విషయాన్ని సిఐ దృష్టికి తీసుకువచ్చిన బాధితు రాలు. సీఐ నరేష్ స్పందించకపోవడంతో ఈనెల 19న న్యాయస్థానాన్ని ఆశ్రయించిన బాధితురాలు. బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐ నరేష్ పై శాఖ పరమైన చర్యలు, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించిన జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్. అలాగే నిందితుడి బెయిల్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా జడ్జీ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్.



# బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ-ధర్నా

బీడీ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవన భృతి చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్




**కామారెడ్డి జిల్లా:జులై 26(వాయిస్ టుడే ప్రతినిధి):** కేసీఆర్ ప్రభుత్వం గత ఎన్నికల్లో బీడీ కార్మికులకు ప్రకటించిన జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బహుళజన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేలాదిమంది కార్మికులతో బారీ ర్యాలి, దర్నా, కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, "మహా ధర్నా" నిర్వహించారు. ఈ ధర్నా కు బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిగాద సిద్దిరాములు అధ్యక్షత వహించారు. ధర్నా కు ముఖ్య అతిథిగా హాజరైన నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 లక్షల మంది బీడీ కార్మికులకు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు 15 వేల రూపాయల జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో తీవ్రమైన వైఫల్యం చెందిందని విమర్శించారు. బీడీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిగాద సిద్దిరాములు కామారెడ్డి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని విమర్శించారు. సిరిగాద సిద్దిరాములు మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలకు జీవన భృతి పై ప్రకటన చేయకపోతే త్వరలోనే బహుళజన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని తెలిపారు. బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత మాట్లాడుతూ బీడీ కార్మికులంతా మహిళలు కాబట్టి శ్రమ దోపిడి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అసమర్థత వల్లే మణిపూర్ రాష్ట్రంలో హింస పెచ్చరిల్లిపోయి మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నా యని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అంజనేయులు,

నిజామాబాద్ జిల్లా బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్పీ జిల్లా నాయకులు వడ్ల సాయికృష్ణ, బహుజన మహిళా సంఘం జిల్లా నాయకులు గంగమణి, స్వప్న, శ్యామల,బిఎల్ టీయూ, కామారెడ్డి జిల్లా నాయకులు, శాగ రాములు, నాంపల్లి, సాయి బాబా, గంగాధర్, రాజశేఖర్, సైయ్యద్,ప్రకాష్, శ్యామల, గోదావరి, మల,స్వప్న,యస్, రాంచేంద్రం, నరేంద్ర ర్,గురుమూర్తి, సైనాజ్,మురళి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కమాన్ కూల్చివేత కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే

మళ్లీ నిర్మిస్తామని కార్పొరేటర్ తోట రాములు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



**కరీంనగర్ టౌన్, జూలై : 26 ( వాయిస్ టుడే):** కరీంనగర్ 51 వ డివిజన్ 12 వ డివిజన్ మధ్యన గల భగత్ నగర్ లో 12 డివిజన్ కార్పొరేటర్ తోట రాములు తన కుటుంబ సభ్యుల పేర్లతో నిబంధనలకు విరుద్ధంగా కమాన్ నిర్మించడాన్ని నగర కాంగ్రెస్ పలుమార్లు ఖండించి ధర్నా చేయడం జరిగిందని ఎట్టకేలకు కమాన్ ను కూల్చి వేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని నాయకులు గడ్డం విలాస్ రెడ్డి,దన్న సింగ్ అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేయడం తో పాటు కోర్టులో చుక్కెదురయ్యేసరికి విదిలేని పరిస్థితిలో తొలగించారని అన్నారు.మున్సిపల్ అధికారులు మాకు కట్టింది తెలువది కూల్చింది తెలువది అని ప్రకటన ఇవ్వడం బాధ్యత రాహిత్యాన్ని తెలియజేస్తుం దని వారన్నారు.కార్పొరేటర్ తోట రాములు మళ్లీ నిర్మిస్తామని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మళ్లీ నిర్మించే ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి చాంద్, షబానా మహమ్మద్,ఊరడి లత, ముల్కల కవిత, షేక్ శేహెన్ష,అన్నే జ్యోతి రెడ్డి,మహమ్మద్ భారీ,బషీర్,హనీఫ్ పాల్గొన్నారు.

# ఆటంకాలు ఎందుకో తెలుసా తట్టుకొని నిలబడటానికి...

**సైదాపూర్ (వాయిస్ టుడే ):**
తాకిన కాలికే దెబ్బలు తాకుతయ్
ఎందుకో తెలుసా దైర్యంగ ఉండేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.
బాధల్లో ఉన్నప్పుడే బాధలు ఎదురైతయ్
ఎందుకో తెలుసా ఎదుర్కొనేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.
కష్టాల్లో ఉన్నప్పుడే కష్టాలు అత్తయ్
ఎందుకో తెలుసా నిలదొక్కుకునేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.
ఇబ్బందులున్నప్పుడే ఇబ్బందు లత్తయ్
ఎందుకో తెలుసా నిలదొక్కుకునేతందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం..
ఆపదల్లో ఉన్నప్పుడే ఆపదలు వస్తయ్
ఎందుకో తెలుసా ముందుకు పోయేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.
బియ్యం ఇంట్లో లేనప్పుడే ఆకలి ఎక్కువైద్ది
ఎందుకో తెలుసా భాధ్యతలు గుర్తు చేసేటందుకే..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.
పడవ మునిగిందని పయనం ఆగదు
విమానం కూలిందని గమ్యం ఆగదు..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.
ప్రమాదం జరిగిందని పయనం ఆగదు
మరణమున్నదని జననం ఆగదు..
ఇది సర్వ సాధారణం తెలుసుకో నిజం
ఇది మానవ నైజం నిజం.
ఇలా జరగటం సహజం
అగిపోక సాగిపోవుట ధర్మం.
అప్పుడే ఈ జన్మకు శుభం.



అనపురం రమేశ్
26.07.2023 బుధవారం.
ఇది నా స్వీయ రచన ప్రచురణ నిమిత్తం మాత్రమే...

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైద్య ఆరోగ్యశాఖ..

స్కానింగ్ సెంటర్లలో విచ్చలవిడిగా లింగ నిర్ధారణ చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ



**కామారెడ్డి జిల్లా:జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పేద ప్రజలకు వైద్యం అందించడం కంటే ఏ మూలాన ఏ పైసలు వస్తాయని ఆలోచన చేస్తూ పనిచేస్తుంది.వ్యాధులతో ప్రజలు ఆసుపత్రుల గడప తొక్కుతుంటే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కార్యాలయ గడప దాట్టడం లేదు. దీంతో సిబంది సమయపాలన లేకుండా పనిచేస్తు పేదోడికి వైద్యం అందించడం లేదు. దీంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సకు వెళితే లేనిపోనీ పరీక్షలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. అసలు అర్హత లెని వారితో చికిత్సలు, పరీక్షలు చేయిస్తూ కనీసం వైద్య సేవకు తీసుకునే ధరల పట్టిక పెట్టడం లేదు. ఒకవేళ పెట్టిన అవి నామ మాత్రమే ఉంటున్నాయి. స్కానింగ్ సెంటర్లలో విచ్చలవిడిగా లింగ నిర్ధారణ చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ నిద్రవస్థలో వుంది. జిల్లా కేంద్రంలో ఓ ఆసుపత్రిలో లింగ నిర్ధారణ చేస్తున్న విషయం వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలిసిన పటించుకోవడం లేదు. ప్రతి ఆసుపత్రి నుంచి రెన్యువల్, పర్మిషన్ లకు నేరుగా డీఎంహెచ్ వో కార్యాలయ పెద్ద తలకాయ, ఓ ఉద్యోగి లక్షలు వసూలు చేయడం తో ప్రైవేట్ ఆసుపత్రాల వైద్యులు తలలు పట్టుకుంటున్నారు. డబుళ్లు ఇవ్వకుంటే నిర్మాణం పనికి సిమెంటు వేయమనడం, తమ్ముని వద్ద ఎల్ఐసి చెయ్యమనడం కారుకొంటున్నాము దానికి డౌన్ పేమెంట్ కట్టమనడం ఇక ప్రస్తుత డీఎంహెచ్ వో వచ్చినప్పటి నుండి అనేక పోస్టులు అక్రమ మార్గంలో భర్తీ చేసారు. ప్రతి భర్తీకి ఒకొకరి వద్ద లక్షలు వసూలు చేసారు గతంలోనే అనేక కధానలు పత్రికలలో వచ్చాయి. అధికార పార్టీమ్మెల్యే జడ్పీ మీటింగ్ లోనే పోస్టుల వివరాలు చెప్పిన కలెక్టర్ సమగ్ర విచారణ జరుపలేదు. దీంతో మరిన్ని అక్రమాలకు ఆజ్యం పోస్తూ పోస్టులు భర్తీ చేసారు. ఈ అవినీతిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరపకుంటే రాబోయే రోజుల్లో డీఎంహెచ్ వో కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామన్నారు.

# హంగర్గా గ్రామంలో సబ్సిడీ గొర్రెలు మేకలు పంపిణీ



**కామారెడ్డి జిల్లా, జులై26 (వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో హంగర్గా గ్రామంలో బుధవారం గొర్రెలు,మేకల పెంపకందారులకు సబ్సిడీ గొర్రెలు, మేకలను పంపిణీ చేశారు. మద్నూర్ ఏడీ వెంకటేష్ చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ మాట్లాడుతూ కుర్మయాదవులు ఆర్థికంగా ఎదగ డానికి కేసీఆర్ ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలు, మేకలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. హంగర్గా గ్రామంలో ఆరు యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి హనుమంత్, పశువైద్యాధికారి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కలిసిన జిల్లా నాయిబ్రాహ్మణ జనశక్తి మరియు యువశక్తిసభ్యులు



**కామారెడ్డి జూలై 26(వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఇందులో భాగంగా నాయి బ్రాహ్మణులు కుల వృత్తుల చేసుకునేలా మంజూరు చేయవలసింది గా కొరడం జరిగింది, ఎమ్మెల్యే దీనిని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది, మరియు కామారెడ్డి జిల్లా కమిటిహల్ స్థలం అతితోందరలో కేటాయిస్తాని మాట ఇచ్చారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మరియు కామారెడ్డి జిల్లాయూత్ ప్రసిడెంట్ నరేందర్ నాయి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్లయ్య నాయి, జిల్లా ఉపాధ్యక్షులు నాందేవ్ నాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయి, జిల్లా యూత్ ప్రదాన కార్యదర్శి సంతోష్ నాయి పాల్గొనడం జరిగింది..

# "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2022-23 సంవత్సరానికి గాను ఫరీద్ పెట్ గ్రామము ఎంపిక...



**కామారెడ్డి జిల్లా:జూలై 26(వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం జులై 26న బుధవారం రోజున ఎంపికలో భాగంలో "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ -2022-23 సంవత్సరానికి గాను ఫరీద్ పేట్ గ్రామాన్ని ఎంపిక చేసి..కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమింపబడిన సంస్థ వారు ఎస్ ఎస్ జి. సర్వే మెంబర్ వెంకటేష్ గ్రామంలో ప్రజలు పరిశుభ్రత పాటిస్తున్నారా, ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్లు, సోక్ ఫిట్స్, వినియోగిస్తున్నారా లేదా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారా అని పరిశీలన చేసిసర్వే చేశారు. మరియు ప్రభుత్వ కార్యాలు అయిన అంగన్వాడి సెంటర్లు, పాఠశాలలు, ఆలయాలు, మసీద్, వివిధ దేవాలయాలు, పిఎస్ సెంటర్ గ్రామపంచాయతీ ఆవరణంలో పరిశుభ్రత మరియు టాయిలెట్ నిర్వహణ పరిశీలన చేశారు. అలాగే కంపోస్ట్ షెడ్, పాఠశాలల్లో నిర్మించిన కమ్యూనిటీ సోక్ పీట్ , స్వచ్ఛభారత్ ద్వారా గ్రామంలో వేయించబడిన వాల్ పెయింటింగ్ మరియు మరుగుదొడ్లు మురికి కాలువలు.. పరిశుభ్రంగా ఉన్నావా లేదా అన్నిటిని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ ఆశం భాగ్యమ్మ మాట్లాడుతూ స్వచ్ సర్వేక్షన్ గ్రామీన్ ఎంపిక లీస్ట్ లో పోటీ పడడానికి ఫరీద్ పేట గ్రామానికి అవకాశం దక్కడం చాలా సంతోషంగా అందుకు గాను గ్రామ అభివృద్ధి కి సహరిస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గంపగోవర్ధన్‌కి, గ్రామ పజలందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపడం జరిగింది.అలానే విజిటింగ్ కు వచ్చిన సెంట్రల్ టీం ఆఫీసర్ వెంకటేష్ కి శాలువాతో చిరు సన్మానం చేసి సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపిఓ నాగరాజ్, ఏపీఓ సాయిబాబా, టెక్నికల్ ఆఫీసర్, శ్రీకాంత్, ఇ సి బంకటిలాల్ ,ఉప సర్పంచ్ ప్రతాపరెడ్డి, బి ఆర్ ఎస్. యువ నాయకులు దీపక్ గౌడ్ ,వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,గొల్ల రాజమణి,సెక్రెటరీ నవీన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కొంగల భూమేష్, కారోబార్ నాగరాజ్, చంద్రశేఖర్ రాజేష్ రమేష్, వివిధ గ్రామాల సెక్రటరీ లు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# అరుదైన రక్తనాళాల చికిత్సకై ఉచిత శిబిరం

ది పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ బ్యూరో, జూలై 26 (వాయిస్ టుడే ప్రతినిధి):** అరుదైన రక్తనాళాల వైద్య చికిత్సకు సంబంధించి ఈనెల 30 న వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన ఉచిత వైద్యశిబిరం పోస్టర్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్యవైశ్య మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో మొట్టమొదటి సారిగా వస్క్యులర్ రక్తనాళాల టెస్టులను ఉచితంగా నిర్వహించడానికి ఆర్యవైశ్య మిత్రబృందం ముందుకు రావడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ లోని ఏషియన్ వస్క్యులర్ హాస్పిటల్ వారు ఉచితంగా డాప్లర్ టెస్టులను నిర్వహించనున్నారని.. ఈ అవకాశాన్ని నగరంలో ఉండే ప్రజలంతా వినియోగించు కోవాలని ఎమ్మెల్యే కోరారు అంతేకాకుండా ఇదే వైద్య శిబిరంలో అనేక రకాల టెస్టులకు సంబంధించి ఉచితంగా సేవలు అందించనున్నారని.. జనరల్ ఫిజీషియన్ పరీక్షలు చేసి సీజనల్ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్స్ కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మిత్ర బృందం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ ,నాయకులు పల్లా పరమేశ్వర్ ,పుల్లూరు రఘుబాబు, యాదారవి ,అల్లాడి వీరభద్ర, శ్రీరామ్ రవీందర్,శ్రీరామ్ శ్రీనివాస్ చిన్నాల సురేష్, నిరుమల ఆంజనేయులు, దుబ్బ నారాయణ ,దేశాయిపేట మిత్రబృందం అధ్యక్షుడు అనంతుల వీరేందర్ యదా గణేష్ చోల్లేటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం త్రాగి వాహనం నడిపితే జైలు శిక్ష



**కామారెడ్డి జిల్లా:జూలై 26 (వాయిస్ టుడే ప్రతినిధి):** దోమకొండ పోలీసు వారు దోమకొండ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా దోమకొండ గ్రామానికి చెందిన రామ్మూర్తి పోచయ్య మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడినాడు. రామ్మూర్తిని కోర్టుకి పంపగా కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ప్రతాప్ రెండు రోజులు జైలు శిక్ష విధించా రని దోమకొండ ఎస్సై సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్మెంట్ ప్రకటించాలి

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యం డిమాండ్



**వాయిస్ టుడే, తార్నాక, ఓయూ క్యాంపస్:** ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజ్ రియంబర్స్మెంట్ ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యం, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి అన్నారు. విద్యా నగర్ లోని బీసీ సంక్షేమ సంఘం నాయకులతో, విద్యార్థులతో బీసీ భవన్ లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బీసీ నాయకులు గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఎస్సి, ఎస్టీ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలి, ప్రయివేటు యూనివర్సిటీ లలో బీసీ, ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు అదనంగా 120 బీసీ గురుకులాలను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు.బీసీ ల హామీలు అమలుకాని పక్షంలో బీసీ నాయకులతో ,విద్యార్థులతో కలిసి ప్రభుత్వం పై ఉద్యమిస్తామని హెచ్చరించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 27 జూలై, 2023

# లోతట్టు ప్రాంత ప్రజలు ను పునరావాస కేంద్రాలకు తరలించాలి : కలెక్టర్



**భద్రాచలం, జూలై 26:** తాలిపేరు ప్రాజెక్టు నుంచి దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు లోకి భారీగా వరదనీరు చేరుతున్నదని ముంపు ప్రాంత గ్రామాలపై యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికార యంత్రాగాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం నుండి చర్ల వెళ్ళు రహదారిపైకి సత్యనారాయణ పురం, ఆర్ కొత్తగూడెం వద్ద రోడ్డుపైకి వరద నీరు చేరినందున రాక పోకలు నియంత్రణ చేయాలని చెప్పారు. ప్రజలు రవాణా చేయకుండా బారికేడింగ్ ఏర్పాటుతో పాటు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎడతెరిపి లేకుండా వర్షం వస్తున్నదని ప్రజలు ఇళ్ళ నుండి బయటికి రావొద్దని చెప్పారు. వాగులు పొంగి ప్రవహిస్తున్నందున రైతులు వ్యవసాయ పనులకు వెళ్ళొద్దని, ప్రజలు కూడా దాటే ప్రయత్నం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని చెప్పారు. పశువులను మేతకు బయటికి వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని, వరద చేరిన సందర్భంగా పశువులను ఎత్తైన ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. అత్యవసర సేవలకు ప్రజలు కంట్రోల్ రూము.నంబర్లుకు కాల్ చేయాలని చెప్పారు. అధికార యంత్రాంగం కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని చెప్పారు.

# గోదావరి వరద పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎఎస్పీ పంకజ్ సంతోష్



**భద్రాచలం, జూలై 26:** గోదావరి వరద పెరుగుతున్న దృష్ట్యా లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఎఎస్పీ పంకజ్ సంతోష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసేరు. పోలీసు సిబ్బంది అన్ని వేళలా ప్రజలకు అందుబాటు లో ఉంటారని ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు పోలీస్‌కి సహకరించాలని ఆయన కోరారు. వరద తీవ్రత పెరిగితే సమీపంలోని పునరావాస కేంద్రాలకు వెళ్లవల సిందిగా ఆయన సూచించారు. గోదావరికి వరద క్రమేపీ పెరుగుచున్నందున, ప్రజలు సందర్శనార్ధం కరకట్ట వైపు వెళ్ళటం ప్రమాదకరమని అన్నారు. భద్రాచలం లోని కరకట్ట, రెడ్డి సత్రం వైపు వెళ్లవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే 24 గంటలలో భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ దృష్ట్యా జాలరులు, చేపల వేటకు వెళ్లవద్దని అన్నారు. నిండుగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులలోకి కూడా చేపల వేటకు వెళ్లవద్దని ఆయన కోరారు. లో లెవల్ చప్టాల వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంటే దాటుటకు ప్రయత్నం చేయవద్దని తెలిపారు. ప్రజలు ఏదైనా సహాయం కోసం డయల్-100కు ఫోన్ చేసి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యములో సన్మానము







**కరీంనగర్ జులై26:** కార్గిల్ విజయ్ దివాస్ పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయానికి సంకేతం దేశ రక్షణలో అమరులైన వీర జవానులందరికి జోహార్లు అర్పిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శ్రీ సప్తగిరి అధ్యక్షులు లయన్ గడప కోటేశ్ కుమార్ ఆధ్వర్యంలో రిటైర్డ్ కల్నల్ నారాయణ రెడ్డి రిటైర్డ్ హవాల్దార్ టి శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ నాయక్ యం రమణరెడ్డి రిటైర్డ్ నాయక్ జే శ్రీనివాస్‌రెడ్డి రిటైర్ నాయక్ యన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీమతి సుమలతలను శాలువలతో ఘణ సన్మానము చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ కడారి అయిలన్న సహాయ కార్యదర్శి కనపర్తి రమేశ్ పాల్గొన్నారు.

# కార్గిల్ వార్ హీరోస్‌ను సన్మానించిన లయన్స్ క్లబ్బులు




**కరీంనగర్ టౌన్, జూలై 26 ( వాయిస్ టుడే):** 03, 1999 మే నుంచి 26 జూలై 1999 వరకు 2 నెలలు, 3 వారాలు, 3 రోజులు కార్గిల్ ప్రాంత కొండల్లో పాకిస్థాన్ దురాక్రమణకు ధీటైన సమాధానమిచ్చి, ఘోరంగా ఓడించి కార్గిల్ హిల్‌పై భారత జెండాను ఎగురవేసిన వీర జవాన్లకు, దేశం కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్లకు భారత పౌరులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రతి ఏట 26 జూలైన "కార్గిల్ విజయ్ దివస్"ను పవిత్రంగా నిర్వహించుకోవడం హర్షదాయకమని 9 తెలంగాణ ఎన్‌సిసి బటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ డానియల్ లోర్ట్‌జెమ్ అన్నారు. బటాలియన్ ఆవరణలో శాతవాహన, మానేరు లయన్స్ క్లబ్బులు సంయుక్తంగా నిర్వహించిన కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్లో విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ కాశ్మీరీ సమస్యను అంతర్జాతీయంగా చర్చనియాంశంగా చేయడానికి, లడక్ ప్రాంతాన్ని కాశ్మీర్ నుంచి వేరు చేయడానికి పాకిస్తాన్ ఆర్మీ ఎల్‌ఓసి రేఖ దాటుతూ పన్నిన కుట్రలను భగ్నం చేయడానికి భారత ఆర్మీ, ఏయిర్ ఫోర్స్ అవిశ్రాంతంగా పోరాడడం, 527 మంది అమరులు కావడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన లయన్ సింహరాజు కోదండరాములు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తమ సైనికుల ధైర్యసాహసాలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలను తెలుపుతూ, అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని కేరుకుంటున్నారని తెలిపారు. దేశ భద్రతలో సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి చేస్తున్న సేవలను వెలకట్టలేమని అన్నారు శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వై శేఖర్ రావు, మానేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించి సమావేశంలో వారు మాట్లాడుతూ దేశం అంతరంగిక సమస్యలతో సతమతమవుతున్న వేళ దేశ భద్రతకు ముప్పు వాటిల్లినపుడు మన వీర సైనికులు తెగించి దేశానికి అద్వితీయ విజయాలు అందిస్తున్నారని కొనియాడారు. సుబెదార్ మనోహర్ సింగ్, సుబెదార్ ఇంద్ర చంద్?లు కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని, వారిని కార్గిల్ హీరోలుగా భావించు లయన్స్ క్లబ్బుల సభ్యులు ఘన సన్మానించారు. ఈ వేదికపై కమాండింగ్ అధికారి కల్నల్ డానియల్‌తో పాటు 15 మంది వీర సైనికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, ఆర్‌సి లయన్ గట్టు రాజయ్య, జెడ్‌సి రావికంటి కృష్ణ కిషోర్, కార్యదర్శి లయన్ ఏ లక్ష్మారెడ్డి, కోశాధికారి లయన్ కోట సత్యం, లయన్ మహమ్మద్? అక్బర్, పిజెడ్‌సి లయన్ ఎం సత్యనారాయణ రావు, లయన్ విష్ణు, లయన్ సతీష్ కూమార్, జవాన్లు, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు...!

## నగర ప్రజలకు వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ. వి. రంగనాథ్ విజ్ఞప్తి..



**వరంగల్ క్రైం, జూలై 26 ( వాయిస్ టుడే ప్రతినిధి):** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకుల వెంకట రంగనాథ్ బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్ పరిధిలో పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వరంగల్ పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు

- రానున్న రెండురోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ ప్రజలకు సూచించారు.
- వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసు కోవడం జరుగుతుందని, ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ.. సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు ఎలాంటి ఆందోళన చెంద వద్దని, పోలీస్ శాఖ నుండే కాకుండా విపత్తును నివారించే అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తోడ్పాటును అందిస్తామని పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు..

# వరద బాధితులకు చేయూత

## నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన బిజెపి నేత గంట రవి కుమార్



**వరంగల్ (వాయిస్ టుడే):** ప్రభుత్వ నిర్లక్ష్యం తోనే వరంగల్ నగరం నీట మునిగింది అంటూ బిజెపి నేత గంట రవి కుమార్ మండి పడ్డారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమ్యాయి. దీంతో గంట రవి కుమార్ అయా ప్రాంతాలను సందర్శిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం 39వ డివిజన్ సాకరాసి కుంటలో రాష్ట్ర మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసి రాజు గారి ఆధ్వర్యంలో దళిత వాడలో ముంపు ప్రాంతంలో పర్యటించారు. వారి గోస చూసి చలించారు. బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం గంట రవి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనంతోపాటు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడంలో కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. అండర్ డ్రైనేజీ పనులు నత్తనడకన సాగడం నగర వాసులకు శాపంగా మారిందని మండి పడ్డారు. ఏళ్లు గడుస్తున్నా.. పనుల్లో జాప్యం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముంపు ప్రాంతాలు ఏటేటా పెరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప ఈ ప్రభుత్వం చేసింది శూన్యం అని విమర్శించారు. వేల కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేశాం అంటున్న ఎమ్మెల్యే ఒక్కసారి ఈ ముంపు ప్రాంతాలను సందర్శించి చెప్పాలని ప్రశ్నించారు. ఇదేనా మీ ప్రగతి అంటూ ఎద్దేవా చేశారు. నగరాభివృద్ధి కి ఏటా వంద కోట్లు ఇస్తాం అన్న సీఎం కెసిఆర్ హామీ ఏమైందని, బీఆర్ఎస్ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మార్టిన్ లూథర్, బీజేపీ జిల్లా మన్ కీ బాత్ ఇంచార్జి పుప్పాల రాజేందర్ గార్లు మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ బూత్ లెవెల్ కమిటీ మీటింగ్



**వాయిస్ టుడే వరంగల్ ( వరంగల్ జిల్లా బ్యూరో):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ రామ సురేందర్ భవన్ లో సిపిఎం పార్టీ బూత్ లెవెల్ కమిటీ మీటింగ్ అధ్యక్షతన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి ఆధ్వర్యంలో జరిగింది దీనికి ముఖ్య అదితిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జగదీష్ హాజరై మాట్లాడుతు దేశంలో బిజెపి అనుసరిస్తున్న విధానం ప్రజలకు చాలా ప్రమాదకరంగా ఉంది అన్నారు ఇదేగాక మణిపూర్‌లో చూసినట్లు ఐతే ఇద్దరు గిరిజన మహిళలను మరో వర్గం వారు నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని కుదిపేస్తోంది అన్నారు . ఈ దారుణాన్ని నిరసిస్తూ మన పార్టీ రాష్ట్రంలో అన్ని జిల్లాలో మణిపూర్ అండగా సేవ్ మణిపూర్ అని రాష్ట్రంలో భారీ ర్యాలీ నిర్వహించామన్నారు . మణిపూర్ రాష్టం కోసం వరంగల్ జిల్లాలో కుడా మన పార్టీ నాయకులు వేలాది మంది ప్రజలు నల్ల దుస్తులు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు మన్నారు . బాధిత గిరిజన మహిళలకు న్యాయం చేయాలని, దారుణానికి ఒడిగట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్రాని హెచ్చరిస్తున్నాం అన్నారు . ఈ కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చెయ్యకపోవడం చాలా విడ్డురం అన్నారు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించడంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు జిల్లా లో వున్న కార్యకర్తలు అందరు రోబోయే రోజులలో క్రమ శిక్షణతో పనిచేసి ప్రజలు ఎదురుకునే సమస్యలపై పోరాటం చెయ్యాలన్నారు. జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ మణిపూర్ కేసును సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి కేంద్రని రాష్ట్రని హెచ్చరించే వరకు ఈ బిజెపి ప్రభుత్వనికి ప్రజల పడే నరకవాదన భాద అర్ధం కాలేదన్నారు మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో బయటకు రావడం తీవ్రంగా కలచివేసిందని రంగయ్య వ్యాఖ్యానించారు అంతేకాకుండా ఇలాంటి ఘటనలను మన పార్టీ తీవ్రంగా ఖాడిస్తుంది అన్నారు ఇది రాజ్యాంగ హక్కుల ఉల్లంఘునేనని, తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే మన పార్టీ దేశంలో పెద్దేతున్న ఉద్యమాలు పోరాటాలు చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి మాలోతు సాగర్ ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యుష జ్యోతి గణేపాక ఓదెలు లక్క రమేష్ దాసు కేవీపీస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు డివిజన్స్ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యను పరిరక్షించుకుందాం

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి చైతన్య మహా పాదయాత్రను జయప్రదం చేయండి: రజినీకాంత్

**కరీంనగర్ టౌన్, జూలై 26 ( వాయిస్ టుడే):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం కరీంనగర్ పట్టణంలోని ముకుందలాల్ మిశ్రా భవన్లో జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ అధ్యక్షతన జరి గింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పరిరక్షించుకుందాం ,సంక్షేమ హాస్టల్లను అభివృద్ధి చేయాలని జిల్లా వ్యాప్తంగా మహా చైతన్య పాదయాత్ర నిర్వహిస్తున్నమని ఆయన తెలియచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో ఏక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి అని అన్నారు .అదే విధంగా కేంద్ర ప్రభుత్వం కూడా అదే వ్యవహార శైలితో విద్యలో మతోన్మాదం చొప్పిస్తూ విద్యను అణిచివేసే ప్రక్రియ చేస్తుంది,నూతనంగా చిలక జోస్యం కోర్సులు తీసుకురావడం ,మరియు డార్విన్ సిద్ధాంతం నీ తీసివేయడం విద్యను పూర్తిగా ముడత్వం లోకి తీసుకెళ్లి విధంగా మోడీ పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు1న వీణవంక మండల కేంద్రములో ప్రారంభం అయి జమ్మికుంట మీదుగా హుజూరాబాద్, మనకొండుర్, శంకరపట్నం, తిమ్మాపూర్, నగునూర్, చొప్పదండి, రామడుగు, గంగాధర, వేదిరే, కొత్తపల్లి, యూనివర్సిటీ మరియు కరీంనగర్ పట్టణంలోని అన్ని విద్యా కేంద్రంలోకి యాత్ర వెళ్తుంది సంక్షేమ హాస్టల్స్ ను సందర్శిస్తూ జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించబోతున్నం అని చివరిగా ముగింపు సభా కరీంనగర్ పట్టణంలో ఆగస్టు 11 వ తేదీన బారీ బహిరంగ సభ ఉండబోతుంది కావున విద్యార్థులు అధికంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్ సహాయ కార్యదర్శులు వినయ్ సాగర్, మనోజ్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్,సందేశ్ రాకేష్,నాయకులు సుదీర్, ఈషక్ పాల్గొన్నారు.

# అకాల వర్షాల వలన ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించిన రావు పద్మ



**వాయిస్ టుడే (హనుమకొండ):** వరంగల్ పశ్చిమ నియోజకవరం గ్రేటర్ వరంగల్ 29వ, 49వ, 53వ డివిజన్ పరిధిలోని, విడోస్ కాలనీ, సమ్మయ్య నగర్, హంటర్ రోడ్, సాయి నగర్, మరియు ముంపుకు గురైన తదితర ప్రాంతాలను, మరియు సమ్మయ్య నగర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టును మరియు సమ్మయ్య' నగర్ లోనీ ప్రస్తుత పరిస్థితినీ బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ స్థానిక బీజేపీ నేతలతో కలిసి పర్యటించి పరిశీలించారు. అనంతరం సంతోషి మాతా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీ సదానందం గౌడ్, డివిజన్ అధ్యక్షులు యాదగిరి, రఘు, జగన్, నాయకులు నర్సింగ్, పవన్, గౌతం, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల విశ్వరూప మహాసభకు సిద్ధం కావాలి

**నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) జూలై 26:** ఎస్సీ వర్గీకరణ కోసం ఆగస్టు నెలలో రెండవ వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలనీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కుడాల స్వామి మాదిగ అన్నారు. నిర్మల్ కేంద్రంలో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి కేంద్రం గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా ఈనెల 28వ తేదీన గౌరవ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు నిర్మల్ జిల్లా కేంద్రానికి రాబోతున్నారు కావున ప్రతి మండలం మరియు గ్రామాల నుండి మాదిగలు అధిక సంఖ్యలో వచ్చి ఆ సభను జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి శనిగారపు రవి మాదిగ నిర్మల్ టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కత్తిరిపాక శంకర్ మాదిగ నిర్మల్ మండల అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ సాయినాథ్ మాదిగ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టీ విద్యార్థులతో సమానంగా
# బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ విద్యార్థులకు వసతులు

34వేల మంది బిసి బిడ్డలకు చేకూరనున్న లబ్ది
భోజనం, వసతితో పాటు కాస్మెటిక్, బ్లాంకెట్స్,
నోట్ బుక్స్ ఇతరత్రా సౌకర్యాలు
బిసి సంక్షేమంలో తిరుగులేని కేసీఆర్ సర్కార్
19 గురుకులాల నుండి 327కు పెంపు,
1,87,320 మంది విద్యార్థులు
జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో బిసి
రియంబర్మెంట్ ప్రకటన
ఈనెల 28న బిసి మంత్రులు, బిసి సంఘాల నేతల
సమక్షంలో జీవో విడుదల, లోగో లాంచింగ్
ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన
మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్, జూలై 26 ( వాయిస్ టుడే):** రాష్ట్రంలో బిసి విద్యా సంబందిత అంశాలైన జాతీయ సంస్థల్లో బిసి రియంబర్మెంట్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ విద్యార్థులకు సకల వసతులు వంటి నూతన కార్యక్రమాలకు సంబందించి జీవో విడుదల, నూతన లోగో విడుదలను ఈ నెల 28 శుక్రవారం బిసి మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిసి సంఘం నేతలు ఆర్ క్రుష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతల సమక్షంలో విడుదల చేస్తామనీ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈ మేరకు కరీంనగర్లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విద్యనే అన్నింటికి మూలమని, సామాజిక సమానత్వం విద్యతోనే సాద్యమనే గొప్ప నిర్ణయంతో ముఖ్యమంత్రి బిసిలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. నిన్ననే తెలంగాణ బిసి బిడ్డలకు జాతీయ స్థాయిలోని నేషనల్ ఇన్సిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ లోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ తదితర 200కు పైగా విద్యాసంస్థల్లో బిసి విద్యార్థులకు పీజు రియంబర్మెంట్ అందజేసే పథకాన్ని ప్రకటించుకున్నామన్నారు మంత్రి గంగుల.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు తీపికబురు కేసీఆర్ సర్కార్ అందిస్తుందన్నారు, ప్రీమెట్రిక్ హాస్టళ్ విద్యార్థుల మాదిరే రాష్ట్రంలోని బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు సైతం సంపూర్ణ వసతులు కల్పిస్తున్నామన్నారు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్. నేడు కరీంనగర్లో విలేఖరుల సమావేశంలో వివరాలు తెలియజేసారు. రాష్ట్రంలోని 302 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలోని 34వేలకు పైగా బిసి విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి బోజన, వసతితో పాటు పూర్తి స్థాయిలో కాస్మెటిక్ చార్జీలు, వులన్ బ్లాంకెట్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్, నోట్ బుక్స్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. గతంలో బోజన, వసతి మాత్రమే అందజేసేవాళ్లమని, నేటి నిర్ణయంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో విద్యను అభ్యసించి రాష్ట్రం పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఇప్పటికే బిసి గురుకులాల విద్యార్థులు రాష్ట్రం పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఘనంగా నిలుపుతున్నారని, నిన్ననే రాష్ట్ర, అంతర్జాతీయంతో పాటు జాతీయ స్థాయిలోని ప్రతిష్టాత్మక సంస్థల్లో చేరే బిసి విద్యార్థులకు పీజు రియంబర్మెంట్ ప్రకటించిందని ఇలాంటి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు మంత్రి గంగుల కమలాకర్.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలైన రైతుబంధు, ఆసరా పించన్లు, 24గంటల ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మీ వంటి పథకాల్లో మెజార్టీ వాటా అందజేయడంతో పాటు, కోకాపేట, ఉప్పల్ బగాయత్ లాంటి ఖరీదైన ప్రాంతాల్లో వేలకోట్ల విలువ గల స్థలాల్లో 42కులసంఘాలకు ఆత్మగౌరవ భవనాలు, గ్రామాల్లో కమ్యూనిటీ హాల్లు, కులవృత్తుల పునర్వైబవానికి ఆర్థిక సాయం, గతంలో కేవలం 19 గురుకులాల నుండి 327 గురుకులాలకు పెంచి 152 పదోతరగతి వరకూ, 142 ఇంటర్ వరకూ 33 డిగ్రీ కాలేజీలు ద్వారా 1,87,230 మంది విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య, 20 లక్షల రూపాయల ఓవర్సీస్ స్కాలర్షిప్పులు తదితర ఎన్నో పథకాల ద్వారా వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు మంత్రి గంగుల కమలాకర్. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా ఛైర్పర్సన్ రామకృష్ణ రావు, మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు.



## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ, జులై 26 (వాయిస్ టుడే):** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బుధ వారం కలెక్టరేట్లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లోతట్టు ప్రాంతాల ప్రజ లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ప్రభావంతో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముం దస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పరకాల సి ఐ వెంకటరత్నం



**పరకాల (వాయిస్ టుడే):** భారీ వర్షాల దృశ్య వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పర కాల సిఐ జూపల్లి వెంకట రత్నం ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆయన మాట్లాడు తూ భారీ వర్షాలతో వరద పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నిండుగా ప్రవహిస్తున్న కుంటలు చెరువులోకి వెళ్ళవద్దని తెలిపారు ఆపదలో ఉన్నవారు అవసరం కొరకు డయల్ 100 కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆర్‌జివన్ జీఎం చింతల శ్రీనివాస్..!



**పెద్దపల్లి, గోదావరిఖని: జూలై 26 (వాయిస్ టుడే న్యూస్):** సింగరేణి పెద్దపల్లి జిల్లాకు నుతనంగా వచ్చిన జిల్లా పాలనాధికారి ముజామిల్ ఖాన్ (ఐఎఎస్) ని పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం నందు ఆర్.జి.1 ఏరియా జిఎం చింతలశ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్ప గుచ్చం అందించారు.ఈసందర్భంగా అర్.జీ.1 ఏరియాకు సంబందించి భూ సేకరణ అనుమతులు, అర్అర్ ప్యాకేజీకి, చందన పూర్ గ్రామం లోని ఎస్.సికాలనీని ఖాళీ చేపించుటకు సంబందించి కలెక్టర్ గారితో చర్చించటం జరిగింది. వీరితో పాటు ఎస్టేట్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు రెయిన్ కోట్స్ పంపిణీ ..!



**పెద్దపల్లి జిల్లా:** 26 (వాయిస్ టుడే న్యూస్) పెద్దపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సేవా స్ఫూర్తితో సేవా ఫుడ్ ఆర్గనైజేషన్ సభ్యులు పెద్దపల్లిలో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని పెద్దపల్లి పట్టణంలోని బస్టాండులో,రైల్వే స్టేషన్లో, బస్టాండ్ కూడలిలో యాచకులు. తడవకుండా ఉండడానికి వారి వద్దకు వెళ్ళి 30 మందికి రెయిన్ కోట్స్ పంపిణీ చేయడం జరిగింది. సేవా ఫుడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాకులు బొంకూరి నిఖిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సేవా స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమములు చేయడం జరిగింది అని, ఇందులో భాగంగా పెద్దపల్లి కురుస్తున్నా భారీవర్షాలను దృష్టిలో పెట్టుకొని యాచకులకు రెయిన్ కోట్స్ పంపిని చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సేవా ఫుడ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ బొంకూరి అఖిల్, బిఆర్ఎస్ నాయకులు కాశిపాక వాసు, వెన్న రవీందర్, పల్లె మధు,సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మక్తల్ జులై 26 వాయిస్ టుడే:** నారాయణపేట జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున భారీ వర్షాలు కురుస్తాయని ప్రభుత్వం అంచనా వేసినందున అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారం ఫీల్డ్ సిబ్బం దికి ఎలాంటి సెలవులు మంజూరు చేయవద్దన్నారు.అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని పంచాయత్ రాజ్, డిపిఓ, మున్సిపాలిటీ కమిషనర్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ నారాయణపేట మయాంక్ మిత్తల్,మున్సిపల్ కమిషనర్ సునీత,విద్యుత్ అధికారి ప్రభాకర్ వేముల, నీటిపారుదల చక్రధరం లఖినేనీ, పోలీసు ఎస్పీ వెంకటేశ్వర్లు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బుధ వారం రాత్రి నుంచి 48 గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో, అందుబాటులో వుండాలని ఆదేశించారు. మున్సిపల్, పంచాయితి రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే, వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.

## జూనియర్ గెస్ట్ అధ్యాపకులను సత్వరమే విధుల్లోకి తీసుకోవాలి

జూనియర్ గెస్ట్ అధ్యాపకుల తొలగింపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని: ఏఐవైఎఫ్ డిమాండ్

**కరీంనగర్ జూలై 26(వాయిస్ టుడే):** 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న వేలాదిమంది లెక్చర్లను తొలగిస్తున్నట్లు, వారి స్థానంలో కొత్తగా నోటిఫికేషన్ ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఈ నిర్ణయాన్ని సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుని తొలగించిన అధ్యాపకుల ను విధుల్లోకి తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి డిమాండ్. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బోనగిరి మహేందర్ బ్రాహ్మణపల్లి యుగంధర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని,ఉపాధిని కల్పించాల్సిన పాలకులు హక్కులను హరిస్తున్నారని వారు ఆరోపించారు.వాస్తవానికి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను అనేక సంవత్సరాలు గడిచినా భర్తీ చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదని వారు ధ్వజమెత్తారు. ఇన్ని సంవత్సరాలు గెస్ట్ అధ్యాపకులతో పనిచేయించుకున్నారని, గెస్ట్ అధ్యపకులంతా రేపోమాపో శాశ్వత ఉద్యోగులుగా అవిర్భవిస్తారు అనే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమని వారు ఆరోపించారు.2015 సంవత్సరం లో కేవలం 10వేళా రూపాయల తో ఉద్యోగం ప్రారంభించిన




అధ్యాపకులు,2018నాటికి 21వేల రూపాయలకు చేరారని, ఈ తరుణంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నదని వారు అన్నారు. తప్పుడు నివేదికలను ఓ కమీషనర్ రాష్ట్ర ప్రభుత్వం కు పంపిస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మరల మెరిట్ నోటిఫికేషన్ ద్వారా అధ్యాపకుల ను భర్తీ చేస్తామని ప్రకటించడం సిగ్గు చేటని వారు అన్నారు. ఈ తొలగింపు కారణంగా వేలాది కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతారని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనియెడల అధ్యాపకుల పక్షాన ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా గెస్ట్ అధ్యాపకులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉట్ల తిరుపతి చెంచాల మురళి, అవినాష్ రత్నాకర్ ప్రశాంత్ ప్రకాష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: సీతా దయాకర్ రెడ్డి



**మక్తల్ జులై 26 (వాయిస్ టుడే):** రాష్ట్రములో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ, అతి భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణ నది పొంగిపొర్లుతుంది. కాబట్టి నది పరివాహక ప్రాంత రైతులు, గొర్ల కాపరులు , బర్ల కాపరులు, పిల్లలు, చేపల వేటకు వెళ్లే మృత్యకారులు, గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివహక ప్రాంతమునకు కానీ, నది దాటడానికి గాని ప్రయత్నించరాదని జాగ్రత్తగా ఉండాలని పాత ఇంట్లో ఉన్నవారు వేరే షెల్టర్ చూసుకోవాలని పొలాల దగ్గర ఉన్నవారు చెట్ల కింద ఉండరాదని కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కోరుచున్నాము.

## "రిలే నిరాహార దీక్షలను" విజయవంతం చేయండి

10 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు




**బావుపేట, కరీంనగర్ రూరల్, జూలై 26 ( వాయిస్ టుడే):** ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు పరిపాలన దగ్గరగా ఉండటానికి ఉమ్మడిగా ఉన్న పది జిల్లాలను 31 జిల్లాగా ప్రకటించింది. రాష్ట్రంలో నూతన మండలాలను ఏర్పాటు చేసింది. ఇవన్నీ ప్రజాభివృద్ధికి, ప్రజా సౌకర్యం కోసం ఏర్పాటు చేసింది. కరీంనగర్ జిల్లాలో గల కొత్తపల్లి మండలం ఎనిమిది గ్రామాలతో ఏర్పడింది, ఆసిఫ్ నగర్ (బావుపేట )నాగుల మల్యాల, ఖాజీపూర్, ఎలగందుల, కమానుపూర్, బద్దిపల్లి, మల్కాపూర్, చింతకుంట, గ్రామాలకు సంబంధించిన కొత్త పెల్లి మండలం గా ఉంది. అయితే ప్రస్తుతం కొత్తపల్లి గ్రామం మునిసిపాలిటీ అయినందున ఇదే మండలంలో ఉన్న ఆసిఫ్ నగర్ (బావుపేట) గ్రామం చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు మూడు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది అలాగే రవాణా సౌకర్యం మరియు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలతో కూడుకొని ఉంది. గ్రానైట్ వ్యాపా రంతో ప్రపంచంలో ఒక పేరుగాంచిన గ్రామంలో ఉంది. ఈ గ్రామం మండల కేంద్రం గా కొనసాగాలని ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు మరియు అందరికీ మంత్రి తో సహా అందరికి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది అని మండల సాధక సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని స్పందించడం లేదు. ఈ గ్రామాన్ని మండలం కేంద్రంగా ఏర్పాటు చేయుటకు మంత్రి గంగుల కమలాకర్ కూడా హామీ ఇచ్చారు అన్నారు.కావున కొత్తపెల్లి పేరును తొలగించి ఆసిఫ్ నగర్ (బావుపేట) పేరును చేర్చుటకు ప్రభుత్వ అధికారులు మరియు మంత్రి గంగుల కమలా కర్ వెంటనే చొరవ చూపాలని కోరుచున్నాము అన్నారు. మండల ఏర్పాటు కొరకు ఈ రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయుటకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు కార్మికులు, కర్షకులు అందరూ పూర్తి మద్దతు తెలియజేయపలసిందిగా జాయింట్ యాక్షన్ కమిటీ గా పిలుపునిస్తున్నాం అన్నారు.

## కొక్కెరకుంట గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



**రామడుగు జూలై 26 ( వాయిస్ టుడే):** రామడుగు మండలంలోని కొక్కెరకుంట గ్రామం లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ అన్నారు. కొక్కెరకుంటలోని అంబేడ్కర్ సమావేశ మందిరంలో రైజింగ్ సన్ యూత్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ టైలరింగ్ మహిళలకు స్వయం ఉపాది లభిస్తుందన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబదేందుకు చేయూతనందించే కుట్టు శిక్షణ ద్వారా వారు ఆత్మ గౌరవంతో సమాజంలో జీవించగలుతారన్నారు. రైజింగ్ సన్ యూత్ క్లబ్, జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ మాట్లాడుతూ మహిళాలు ఈ ఉచిత కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. అదేవిదంగా, అంబేడ్కర్ యువజన సంఘం, తౌటు మంగమ్మ, కరీంనగర్ కు చెందిన ఉమెన్స్ డెవెలప్మెంట్ సొసైటీ, హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్, వి ఫర్ నీడీ,యూఎస్ఏ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జవ్వాజీ హరీష్, ఉప సర్పంచ్ అంజయ్య, సీనియర్ నాయకులు కలిగేటి లక్ష్మణ్, గల్ఫ్ జేఏసి అద్యక్షులు చిలుముల రమేష్, అంబేడ్కర్ యువజన సంఘం అద్యక్షులు జెరిపోతుల నర్సయ్య, ఇన్స్ట్రక్టర్ ఏ మాదవి, గజ్జెల రవీందర్, జెరిపోతుల కొమురయ్య, జెరిపోతుల ఎల్లయ్య, జెరిపోతుల మల్లయ్య, జెరిపోతుల పోచయ్య, జెరిపోతుల అంజయ్య, జెరిపోతుల మహేష్, జెరిపోతుల సంపత్, జెరిపోతుల అజయ్, జెరిపోతుల వెంకటేష్ పాల్గొన్నారు.

## గంజాల్ గ్రామంలో బిజెపి కార్యకర్తల సమావేశం



**నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) జూలై 26:** ఈరోజు సోన్ మండలం గంజాల్ గ్రామంలో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి గారు రావడం జరిగింది వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గం లో గెలిచేది బిజెపి అని తెలంగాణలో కాషాయ ప్రభంజనం ఉండబోతుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు బిజెపి విజయానికి కృషి చేయాలని ప్రజలకు మంచి పరిపాలన అందించడానికి కార్యకర్తలే బలం అని పేర్కొన్నారు ఈసారి ప్రజలు బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మ్యాక ప్రేమ్ కుమార్ సర్పంచ్ నవీన్ ఎంపీటీసీ మెట్టు రాజేశ్వర్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు రాచకొండ సాగర్ ప్రధాన కార్యదర్శి మేకల అశోక్ మండల నాయకులు మార గంగారెడ్డి సిద్దులకుంట సర్పంచ్ మహిపాల్ రెడ్డి పెందేపు బాలకృష్ణ సవీన్ మగ్గిడి నర్సారెడ్డి ఉప సర్పంచ్ గంగయ్య కొప్పుల సాగర్ బందెల దేశెట్టి సాయి కృష్ణ సందు గారి సత్యనారాయణ ముత్తన్న లింగన్న తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు